


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 21-10-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 37 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## వ్యాక్సిన్ రాగానే
# అందరికీ అందిస్తాం

### పండగ సీజన్‌లో అప్రమత్తత అనివార్యం

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : కోవిడ్-19 వ్యాక్సిన్ కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని, వ్యాక్సిన్ అందుబాటులోకి రాగానే అందరికీ అందిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మానవజాతిని కాపాడేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎందరో కృషిచేస్తున్నారు..వ్యాక్సిన్ కోసం మన శాస్త్రవేత్తలు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని చెప్పారు.కరోనా వైరస్ నుంచి దేశం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని కోవిడ్-19 తర్వాత ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా తేరుకుంటోందని వ్యాఖ్యానించారు. వ్యాక్సిన్ కోసం ప్రపంచంతో పాటు భారత్ సైతం వేచిచూస్తోందని అన్నారు. ప్రధాని మోదీ మంగళవారం జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ పండుగల సీజన్‌లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏ దశలోనూ అలసత్వం అనేది పనికిరాదని హెచ్చరించారు. ఇక దేశవ్యాప్తంగా కరోనా రికవరీ రేటు బాగుందని, పాజిటివ్ కేసులు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. అమెరికా, బ్రెజిల్‌లో మరణాల రేటు అధికంగా ఉందని, భారత్‌లో మరణాల రేటు తక్కువగా ఉందని పేర్కొన్నారు. ప్రజలు రోజువారీ పనుల్లో నిమగ్నమవుతున్నారని చెప్పారు.అయితే కరోనాతో ప్రమాదం లేదని అనుకోరాదని, మహమ్మారిపై పోరాటం సుదీర్ఘమైనదని స్పష్టం చేశారు. కరోనాపై మనం చివరిదాకా పోరాడాల్సిందే అన్నారు. మాస్క్ ధరించకుంటే మనతో పాటు కుటుంబ సభ్యులను ప్రమాదంలోకి నెట్టినట్టేనని ప్రధాని హెచ్చరించారు. లాక్డౌన్ ముగిసినా వైరస్ అంతం కాలేదన్నది మనం మరువరాదని అన్నారు.

కోవిడ్-19పై పోరాటంలో కరోనా పరీక్షల నిర్వహణ కీలకంగా మారిందని, మన వైద్యులు..నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. కరోనా వైరస్ అంతమయ్యే వరకూ మనం మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా ఉంటే భారీ మూల్యం చెల్లించుకుంటామని హెచ్చరించారు. మీ అందరినీ సురక్షితంగా చూడాలని అనుకుంటున్నా..ఆరోగ్యంగా ఉండండి జీవితంలో పైకి ఎదగండని అన్నారు. ప్రజలకు దసరా, దీపావళి, ఈద్, గురునానక్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

### వరదల్లో చనిపోయిన కుటుంబాలకు వెంటనే
# రూ.5 లక్షల పరిహారం అందించాలి

### జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ స్పందన కార్యక్రమం



అమరావతి : వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షల పరిహారం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. పంట నష్టం అంచనాలను అక్టోబర్ 31లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలు, కోవిడ్, వార్డు సెక్రటేరిట్స్ తనిఖీలు, నాడు-నేడు తదితర అంశాలపై మంగళవారం ఆయన జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, సీఎస్ నీలం సాహ్ని, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులకు సీఎం జగన్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కలెక్టర్లు మానవతా ధృక్పదంతో పనిచేస్తూ.. కూలిన ఇళ్లు ఎక్కడ ఉన్నాయో గుర్తించి వెంటనే వారికి సహాయం అందించాలన్నారు. చనిపోయిన కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అక్టోబర్ 31లోగా పంట నష్టానికి సంబంధించి అంచనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. బడ్జెట్ ప్రతిపాదనలు కూడా 31లోగా పూర్తి చేయాలని సూచించారు. కరెంట్ పునరుద్ధరణను వేగంగా చేపట్టినందుకు కలెక్టర్లను సీఎం జగన్ అభినందించారు. ఈ నెల 27న రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఒక సీజన్ ఇన్‌పుట్ సబ్సిడీని అదే సీజన్‌లో ఇస్తున్నాం.ఈ ఏడాది ఖరీఫ్ ఇన్‌పుట్ సబ్సిడీని వైయస్సార్ రైతు భరోసా రెండో విడత చెల్లింపులతో పాటు ఇవ్వబోతున్నాం.జూన్, జూలై, ఆగస్టుతో పాటు, సెప్టెంబరు నెల ఇన్‌పుట్ సబ్సిడీని ఈనెల 27న ఇస్తున్నాం. ఖరీఫ్ పంటలకు సంబంధించి రూ.113 కోట్లు, ఉద్యాన పంటలకు సంబంధించి మరో రూ.32 కోట్లు. మొత్తం రూ.145 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని రైతులకు చెల్లించబోతున్నాం. అక్టోబరు నెలకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీపై నవంబరు 15లోగా నివేదిక ఇవ్వాలి. అటవీ భూముల పట్టాలు (ఆర్ఓఎఫ్ఆర్) ఇచ్చిన గిరిజనులకు కూడా వైయస్సార్ రైతు భరోసా కింద ఈనెల 27న రూ.11,500 చొప్పున ఇవ్వబోతున్నాం.

**కరోనా పాజిటివిటీ రేటు బాగా తగ్గింది**

రాష్ట్రంలో ఇప్పుడు రోజూ దాదాపు 70 వేల పరీక్షలు చేస్తున్నాము, మరోవైపు పాజిటివిటీ రేటు కూడా గణనీయంగా తగ్గింది. నిన్న (19వ తేదీ) పాజిటివిటీ రేటు 4.76 శాతం మాత్రమే. ఇదే గత వారంలో 5.5 శాతంగా నమోదైంది. ప్రతి 10 లక్షల మందిలో 1,33,474 మందికి వైద్య పరీక్షలు చేస్తూ, దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నాం. రికవరీ రేటు తరువాయి 2లో..

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలి



### మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ఢిల్లీ : భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు సత్వరమే చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్‌ను కలిసిన బుగ్గన భోగాపురం విమానాశ్రయం నిర్మాణంకు సంబంధించి చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వైజాగ్ ఎయిర్ పోర్టు, నేవల్ ఎయిర్ పోర్టు నుంచి నూతన ఎయిర్‌పోర్ట్‌కు మార్పు విధివిధానాలపై చర్చించాం.ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు డీజీసీఏ, ఎయిర్పోర్ట్ అథారిటీ అనుమతులు ఇవ్వాలని ప్రతిపాదించాం. ఓర్వకల్లు ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. వచ్చే నెలలో ఓర్వకల్లు ఎయిర్ పోర్టు తరువాయి 2లో..

## మంత్రి ధర్మాన కృష్ణదాస్‌తో రెవెన్యూ ఉద్యోగుల భేటీ



విజయవాడ: రెవెన్యూ ఉద్యోగులు క్షేత్రస్థాయి సమస్యలపై డిప్యూటీ సీఎం, రెవెన్యూ మంత్రి ధర్మాన కృష్ణదాస్‌తో మంగళవారం భేటీ అయ్యారు. ఇందుకు సంబంధించిన విషయా లను రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మీడియాకు వివరించారు. 'రెవెన్యూ ఉద్యోగుల క్షేత్రస్థాయి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లాము. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూముల రీ సర్వే చేపడుతోంది. అది ముగిసేవరకు రెవెన్యూ ఉద్యోగులకు వేరే విధులు కేటాయించొద్దని తరువాయి 2లో..

# నేడు ఇంద్రకీలాద్రికి సీఎం జగన్

### మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



విజయవాడ : దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిలో జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను దేవదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఫోన్‌లో సమీక్షించారు. నేడు ఇంద్రకీలాద్రికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న సందర్భంగా మంగళవారం మంత్రి ఏర్పాట్లను సమీక్షించారు. దసరా ప్రారంభమై గత మూడు రోజులుగా చేసిన ఏర్పాట్లను భక్తుల విషయంలో తీసుకున్న జాగ్రత్తల గురించి అధికారులను అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు. మంత్రితోపాటు ఈవో సురేష్ బాబు ఇతర అధికారులు ఉత్సవాల ఏర్పాట్లను సమీక్షించారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు:**

నేడు మూల నక్షత్రం సందర్భంగా సీఎం వైఎస్ జగన్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఇందుకోసం సీఎం వైఎస్ జగన్ రేపు మధ్యాహ్నం 3:30 గంటలకు ఇంటి నుంచి బయలుదేరన్నారు. మధ్యాహ్నం 3:40 గంటలకు దుర్గగుడికి చేరుకుని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం 4 గంటలకు తిరిగి సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

## సీఎం జగన్‌ను కలిసిన దివ్య తల్లిదండ్రులు



విజయవాడ : బీటెక్ విద్యార్థిని దివ్య తేజస్విని హత్య కేసు రాష్ట్రంలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా దివ్య తల్లిదండ్రులు మంగళవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిశారు. హోంమంత్రి మేకతోటి సుచరిత, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాశ్‌లు దివ్య తల్లిదండ్రులైన జోసెఫ్, కుసుమ, దివ్య సోదరుడు దినేష్‌లను స్వయంగా సీఎం జగన్ వద్దకు తీసుకొచ్చారు.సీఎంను కలిసిన దివ్య తల్లిదండ్రులు తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కాగా మూడు రోజుల క్రితం హోంమంత్రి సుచరిత దివ్యతేజస్విని తల్లిదండ్రులను పరామర్శించటానికి వెళ్లిన సందర్భంగా తమకు సీఎంను కలిసే అవకాశం కల్పించమని హోంమంత్రిని కోరిన సంగతి తెలిసిందే.

# పోలీసులకు శుభవార్త

అమరావతి : నేటి నుంచి పదిరోజులపాటు పోలీసు అమర వీరుల సంస్మరణ దినాలుగా జరపనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ ప్రకటించింది. ఈ సందర్భంగా సహజ్ మరణానికి ఇచ్చే బీమా మొత్తం రూ. 1.5 లక్షల నుంచి రూ. 3లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పోలీసుల కోసం ఎస్‌బీఐ జీవన్ జ్యోతి బీమా, సురక్ష బీమా ఎంఓయూలపై ఏపీ డీజీపీ గౌతం సవాంగ్ సంతకం చేయించారు. ప్రతి పోలీసు స్టేషనుకు వెళ్లి రేపటి నుంచి పాలసీలు అందించనున్నారు.

మంగళవారం లాంఛనంగా లా అండ్ ఆర్డర్ ఏడీజీ శివశంకర్, కానిస్టేబుళ్ళు డి.రజని, దుర్గా ప్రసాద్‌లకు పాలసీలు అందించారు. ఈ సందర్భంగా ఏపీ డీజీపీ గౌతం సవాంగ్ మాట్లాడుతూ, పోలీసుల అద్భుత సేవలకు సెల్యూట్ చేశారు. వారికి 40లక్షల వరకూ యాక్సిడెంటల్ పాలసీ , 3లక్షల వరకు సహజమరణం పాలసీ అందించనున్నట్లు తెలిపారు. సంవత్సరానికి 12 రూపాయలు కడితే రెండు లక్షల బీమా లభిస్తుందని తెలిపారు. సుకన్య సమృద్ధి యోజనను కూడా అందరూ వినియోగించుకోవాలి అని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పోలీస్ సిబ్బందికి వీక్లీ ఆఫ్ ఏపీ లో అమలు జరుగుతోందని పేర్కొన్నారు. మహిళల రక్షణ కొరకు దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులో ఉండే విధంగా 87 రకాల సేవలతో పోలీస్ సేవా యాప్ అందుబాటులోకి తెచ్చామన్నారు. రికార్డు స్థాయిలో దేవాలయాలకు సంబంధించిన తరువాయి 2లో..



# 31 నాటికి నష్టం నివేదికలు



శ్రీకాకుళం : వరదల్లో సంభవించిన నష్టాల వివరాలతో కూడిన నివేదికను అక్టోబరు 31వ తేదీ నాటికి సమర్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. మానవత్వంతో ప్రతి అంశాన్ని గమనించాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్లతో మంగళవారం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన ఆదేశించారు. నష్టపోయిన వారి జాబితాలను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలని అన్నారు. తద్వారా జాబితాలో తప్పిన వారిని చేర్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

నవంబరు 15 నాటికి నష్టపరిహారం అందించుటకు చర్యలు చేపడతామని అన్నారు. నష్టపరిహారం అందించడం వలన రైతులకు రబీ పంటలకు ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. కోవిడ్ రికవరీ రేట్ లో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని చెప్పారు. కోవిడ్ తగ్గుముఖం పడుతుందని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కోవిడ్ వచ్చి వెళ్లిన తర్వాత గుండె, శ్వాస తదితర సమస్యలు తలెత్తుతున్నట్లు సర్వేలు చెపుతున్నాయని, దీనిని గమనించి తగిన విశ్రాంతి అవసరమని తెలియజేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కోవిడ్ సమస్యలు ఉన్నవారు 104 నంబరుకు ఫోన్ చేయవచ్చని అన్నారు. ప్రతి ఆరోగ్య శ్రీ ఆసుపత్రిలో 15 రోజుల్లో హెల్ప్ డెస్క్ విధిగా ఉండాలని ఆయన స్పష్టం చేసారు. అచ్చట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, జేసీ పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. ఆరోగ్య మిత్ర లంచం అడిగితే ఉన్నత అధికారులకు తెలియజేయుటకు ఫోన్ నంబరు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబరు 2 నుండి బడులు తెరుస్తున్నామని, కోవిడ్ కు సంభందించిన అవగాహన పిల్లలకు కల్పించాలని ఆయన చెప్పారు. భౌతిక దూరం పాటిస్తూ ఏర్పాట్లు, మధ్యాహ్నం వరకు మాత్రమే బడులు ఉంటాయని చెప్పారు. పాఠశాలల్లో పిల్లల సంఖ్య ఆధారంగా ప్రత్యామ్నాయ దినాల్లో వివిధ తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎక్కడా నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉపాధి హామీ క్రింద మెటీరియల్ కాంపోనెంట్ పనులు వేగవంతం కావాలని ఆదేశించారు. సీసీ రోడ్లు, కాలువల పైన దృష్టి సారించాలని ఆదేశించారు.

నాడు నేడు పనులు వేగవంతం కావాలని ఆయన ఆదేశించారు. నవంబరు 6న జగనన్న తోడు పథకం ప్రారంభోత్సవం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు ఏర్పాటు వలన నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలియజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జె నివాస్, ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్లు డా.కె.శ్రీనివాసులు, సుమిత్ కుమార్, ఆర్.శ్రీరాములు నాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, డీఆర్డీఏ పిడి బి.నగేష్, గృహ నిర్మాణ సంస్థ పిడి టి.వేణుగోపాల్, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, సిపిఓ ఎం.మోహన రావు, మెప్మా పిడి ఎం.కిరణ్ కుమార్, డిఇఓ కె.చంద్రకళ, అదనపు డిఎంహెచ్ఓ డా.బి.జగన్నాథ రావు, ఐసిడిఎస్ పిడి జి.జయదేవి, జలవనరులు, ఇపిడిసిఎల్, పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజినీర్లు డోల తిరుమల రావు, ఎన్. రమేష్, ఎస్.రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం




ములగాడ: నాయి బ్రాహ్మణ యువజన సేవా సంఘం మల్కాపురం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రహ్మన కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం చేశారు. శ్రీహరిపురం మహాత్మాగాంధీ వ్యాపార సముదాయం ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పశ్చిమ వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బి సి లకు అధిక ప్రాధాన్యత కలిపిస్తూ, కులాల వారిగా కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి వారి సంక్షేమం, అభివృద్ధి కి బాటలు వేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి పనులు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఏడాదిన్నర పాలన లోనే ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు. నాయీ సంఘం ప్రతినిధులు యలమంచిలి ఈశ్వరరావు, చల్లపల్లి అప్పలరాజు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా సిద్ధవటం యానాదయ్య, ఫెడరేషన్ డైరెక్టర్ గావెంపాటపు నూకరాజు నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు, మళ్ళా విజయ ప్రసాద్ కు కృతజ్ఞతలని, జగనన్న చేదోడు పథకం పేరుతో షాప్ లు వున్న ప్రతి నాయి

బ్రాహ్మణ సోదరుని ఆదుకున్న గొప్ప వ్యక్తి జగన్ అని అన్నారు. నరవ పైడిరాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వంలో ఇటువంటి గుర్తింపును కల్పించలేదని వైఎస్ జగన్ కల్పించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ వెంపటాపు నూకరాజు, 60 వ వార్డ్

కార్పొరేటర్ అభ్యర్థి పీవీ సురేష్, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ,పొట్టి మూర్తి, పూడి మల్లేశ్వర్రావు,గుడాల,బాబురావు, కేబుల్ వాసు,సంఘ సెక్రెటరీ శ్రీనివాసరావు ,కోశాధికారి కందికొండ శ్రీను, శ్రీను,పైడాడ, రాము, చంటి , సన్యాసిరావు, రామకృష్ణ గణేష్ డిపో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం



పెందుర్తి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 56 బిసి కార్పొరేషన్లకు చైర్మన్లను డైరెక్టర్లను నియమించి బీసీ వర్గాల పట్ల తనకు ఉన్నటువంటి అభిమానాన్ని చాటుకున్నారు.

అందులో భాగంగా రాష్ట్ర అయ్యరక వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ సొసైటీ డైరెక్టర్లుగా నియమించబడిన విశాఖ జిల్లాకు చెందిన వైయస్సార్ సిపి విశాఖ పార్లమెంట్ బీసీ విభాగం అధ్యక్షులు కె. రామన్న పాత్రుడు, చింత గట్ల గ్రామం మాజీ సర్పంచ్ గణిశెట్టి కనక రాజులను పెందుర్తి మండలం చింత గట్ల గ్రామంలో రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షులు, నరవ రాంబాబు, ఉపాధ్యక్షులు రాజా పాత్రుడు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఈ సందర్భంగా నరవ రాంబాబు మాట్లాడుతూ బీసీల పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిని కొనియాడారు. బిసి ల అభివృద్ధి కోసం 56 కార్పొరేషన్ను ఏర్పాటు చేసి వాటికి చైర్మన్ను డైరెక్టర్లను నియమించడం చాలా అభినందించదగ్గ కార్యక్రమం అని గత ప్రభుత్వాలు ఈ విధమైన కార్యక్రమాల చేయలేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ప్రతాప్ రెడ్డి, అప్పలరాజు , విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు 7న మెగా వర్చువల్

# లోక్ అదాలత్

శ్రీకాకుళం : మెగా వర్చువల్ లోక్ అదాలత్ ను నవంబరు 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. నవంబరు 9వ తేదీన న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా మెగా వర్చువల్ లోక్ అదాలత్ ను 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మెగా వర్చువల్ లోక్ అదాలత్ ను భారీ ఎత్తున జిల్లాలో నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసామని ఆయన వివరించారు. కక్షిదారులు, న్యాయవాదులు, ఇతర సంబంధిత శాఖలు, వ్యక్తులు మెగా వర్చువల్ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకరించాలని, అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం కావడానికి న్యాయాధికాలకు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేసారు.

## విల్లూరి ఆధ్వర్యంలో అంబరాన్నంటిన బీసీల

# సంతోషాల సంబరాల పాదయాత్ర




విశాఖపట్నం : జయహో.. బీసీ.. జయహో జగన్ నినాదంతో.. మార్మోగిన నింగి-నేల. వైసీపీ మాజీ యువజన అధ్యక్షుడు విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో... బీసీల సంతోషాల సంబరాల పాదయాత్ర ప్రభంజనంలా కొనసాగింది. జయహో బీసీల నినాదాలతో.. నింగినేల మార్మోగిపోయింది. విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు నుంచి.. నాయి బ్రాహ్మణులు, మేధర్లు, తూర్పు కాపు, శెట్టిబలిజ, పద్మశాలీలు.. ప్రభంజనంలా కదిలారు. జయహో బీసీలు జయహో జగన్ అంటూ. నినాదాలతో హోరెత్తించారు.

35 వ వార్డు నుంచి బయలుదేరి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి పాత పోస్టాఫీస్ వరకు ఉరకలెత్తే ఉత్సాహంతో పాదయాత్రను కొనసాగించారు. బీసీల పక్షపాతిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని భాస్కరరావు కితాబు ఇచ్చారు.

## 74వవార్డు అభ్యర్థి తిప్పల ఎమిలీ జ్వాల ఆధ్వర్యంలో

# జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం




గాజువాక : 74వ వార్డ్ దల్లివానిపాలెంలో వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టి అభ్యర్థి తిప్పల ఎమిలీ జ్వాల ఆధ్వర్యంలో...

వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద 56 బీసీ కులాల సంఘాలకు చైర్మన్లు, డైరెక్టర్లను నియమించిన సందర్భంగా వై ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, మహాత్మా జ్యోతిరావుపూలె, వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక నియోజకవర్గం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని సందర్భాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మార్టుపుడి పరదేశి, గంట్యాడ గోవింద్ , కొయ్య భారతి, ధర్మాల శ్రీను, పిట్టా రెడ్డి, పార్టి శ్రేణులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### వరదల్లో చనిపోయిన కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షల పరిహారం అందించాలి

94.5 శాతం కూడా రాష్ట్రమే తొలి స్థానంలో ఉంది.

**జాగ్రత్త పడాలి**

కోవిడ్ తగ్గిన తర్వాత కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దేశానికి సంబంధించిన సర్వే చూస్తే, కోవిడ్ వచ్చి తగ్గిన తర్వాత కూడా ఒక 10 శాతం కేసుల్లో మళ్లీ కొత్తగా అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. కిడ్నీ, బ్రెయిన్, చెవుడు వంటి పలు సమస్యలు వస్తున్నాయి. కోవిడ్ తగ్గిన తర్వాత కూడా కనీసం 6 వారాల నుంచి 8 వారాల పాటు రోగులు జాగ్రత్తగా ఉండాలన్న దానిపై ప్రజలకు అవగాహన కల్పించాలి.వారికి ఓరియెంటేషన్ నిర్వహించాలి.పోస్టు కోవిడ్ అనారోగ్య సమస్యలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చాము.

ఆ మేరకు ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేశాము. 104 నంబరుపై ప్రజల్లో ఇంకా అవగాహన పెరగాలి. ఆ నెంబరుకు ఫోన్ చేస్తే 30 నిమిషాల్లో బెడ్ కేటాయించాలి.దాదాపు 200కు పైగా ఉన్న కోవిడ్ ఆస్పత్రుల్లో ఆహార నాణ్యత, శానిటేషన్, వైద్య సదుపాయాలు, వైద్యుల అందుబాటు ఎలా ఉంది?. ఈ 4 అంశాలపై కోవిడ్ ఆస్పత్రుల్లో డ్రైవ్ కంటిన్యూ కావాలి.

**హెల్ప్ డెస్కులు సేవలు:**

ప్రతి ఆస్పత్రిలో హెల్ప్ డెస్కులు ఉండేలా చూడాలి. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో తప్పనిసరిగా హెల్ప్ డెస్కులు ఉండాలి, వచ్చే 15 రోజుల్లో ఆ ఏర్పాట్లు జరిగి తీరాలి.ప్రతి హెల్ప్ డెస్క్ వెనక పోస్టర్ కూడా పూర్తి వివరాలతో ఉండాలి. ఆ డెస్కులో ఇద్దరు ఆరోగ్యమిత్రలు ఉండాలి. ఆ విధంగా రోజంతా ఆరోగ్యమిత్రలు సేవలందించాలి. ప్రతి ఆస్పత్రిలో హెల్ప్ డెస్కులను గమనించేలా సీసీ కెమెరాలు ఉండాలి, వాటిని జేసీలు పర్యవేక్షించాలి. ప్రతి ఆరోగ్య శ్రీ ఆస్పత్రి (ప్రభుత్వ, ప్రై%వేటు)లో సీసీ కెమెరాలు ఉండి తీరాలి. ఆ హెల్ప్ డెస్కులలో కేవలం కూర్చోవడమే కాకుండా, ఆరోగ్యమిత్రలు ఏం చేయాలన్న దానిపై ఒక నిర్దిష్ట ఎస్ఓపీ ఖరారు చేయండి. తను ఎందుకు కూర్చున్నాడు? తాను ఏం చేయాలి తనపై సీసీ కెమెరా నిఘా ఎందుకు ఉంది? తాను రోగులకు ఏ రకంగా సహాయం చేయాలి? అన్న దానిపై ఆరోగ్యమిత్రలకు స్పష్టమైన అవగాహన ఉండాలి. రోగుల నుంచి కానీ, ఆస్పత్రి నుంచి కానీ ఆరోగ్యమిత్రలు లంచం ఆశించకుండా చూడాలి. ఎవరైనా లంచం అడిగితే, ఎవరికి ఫిర్యాదు చేయాలో, ఆ నెంబర్ను పోస్టర్ ద్వారా ప్రదర్శించాలి. మనం ఒక రోగిగా ఆస్పత్రికి వెళ్తే, ఏ సహాయ, సహకారాలు కోరుకుంటామో, అవన్నీ ఆరోగ్యమిత్రలు చేయాలి.

ఆ మేరకు ఎస్ఓపీ ఖరారు చేయాలి. ప్రతి ఆరోగ్యమిత్ర ప్రతి రోజూ జిల్లా వైద్యాధికారికి 4 అంశాలపూ నివేదిక ఇవ్వాలి. ఆస్పత్రిలో వైద్య సదుపాయాలు, వైద్యుల అందుబాటు, మందుల అందుబాటు. వైద్య సేవలపై ఆరోగ్యమిత్రలు రోజూ నివేదిక ఇవ్వాలి. ఆ విధంగా ఆరోగ్యశ్రీ ఆస్పత్రిలో సేవలందేలా చూడడం కలెక్టర్లు, జేసీలు, ఆరోగ్య శాఖ కార్యదర్శి బాధ్యత.

**స్పెషల్ డ్రైవ్:**

కోవిడ్ నేపథ్యంలో వచ్చే 10 రోజులు డ్రైవ్ చేపట్టాలి.

కోవిడ్ వస్తే ఏం చేయాలన్న దానిపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి.

104 నెంబర్. తప్పనిసరిగా మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం, చేతులు తరుచూ శుభ్రంగా కడుక్కోవడం.

ఈ నాలుగింటిపై స్కూళ్లు తెరిచిన తర్వాత పిల్లలకు ఓరియెంటేషన్ చేయాలి.

పిల్లలకు ఆ అవగాహన చాలా అవసరం.

**రెండు రోజులకు ఒకసారి తరగతులు:**

నవంబరు 2న స్కూళ్లు తెరుస్తారు

1, 3, 5, 7 తరగతులు ఒక రోజు. 2,4, 6, 8 తరగతులు మరోరోజు నిర్వహిస్తారు.

ఒక వేళ విద్యార్థుల సంఖ్య 750కి పైగా ఉంటే మూడు రోజులకు ఒకసారి తరగతులు నిర్వహిస్తారు. అదే విధంగా స్కూళ్లు కేవలం మధ్యాహ్నం వరకు మాత్రమే పని చేస్తాయి. భోజనం పెట్టి విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. నవంబరు నెలలో ఇది అమలవుతుంది. డిసెంబరులో పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఒక వేళ తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపకపోతే, వారి కోసం ఆన్లైన్ తరగతులు నిర్వహించాలి.

**సీజనల్ వ్యాధులు:**

వర్షాలు, వరదలు తగ్గిన తర్వాత అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి శానిటేషన్, పరిశుభ్రమైన నీరుపై దృష్టి పెట్టాలి. అవసరమైన అన్ని మందులు.. పాముకాటుకు విరుగుడు ఇంజెక్షన్, కుక్క కరిస్తే ఇచ్చే ఇంజెక్షన్లు కూడా ఉండాలి. అన్ని మందులు డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలు కలిగి ఉండాలి.104 నెంబరు కేవలం కోవిడ్కు మాత్రమే కాకుండా, ఇతర వైద్య సేవలకు కూడా సేవలందించేలా ఉండాలి. ముఖ్యంగా అంటువ్యాధుల విషయంలో కలెక్టర్లు పూర్తి అప్రమత్తంగా ఉండాలి.

# మంత్రి ధర్మాన కృష్ణదాస్తో రెవెన్యూ ఉద్యోగుల భేటీ

కోరాం. క్రమశిక్షణ చర్యలకు గురైన ఉద్యోగులపై శాఖాపరమైన విచారణ జరపకుండా కాలయాపన చేస్తున్నారు. ఉద్యోగుల సర్వీస్ పూర్తయిన విచారణలు పూర్తికాక పెన్షన్ కూడా అందుకోలేని పరిస్థితి ఉంది. వీటిపై దృష్టిసారించి వీలైనంత త్వరగా విచారణలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరాం.

తహశీల్దార్లకు నిధులు పూర్తి స్థాయిలో రాక.. వారు పడుతున్న ఇబ్బందులను వివరించినట్లు' బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడించారు.

# భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణం చేపట్టాలి

ప్రారంభిస్తాం. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి లైసెన్స్ ఫీజులు తదితర అంశాలకు సంబంధించి మినహాయింపులు కోరాం.

వర్షాలు, వరదలపై రెవెన్యూశాఖ నివేదికలు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో నూతన జాతీయ రహదారుల అంశంపై నితిన్ గడ్కరీ తో చర్చిస్తాను.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రాయలసీమ కరువు నివారణ, గోదావరి జిల్లాలు, ఉద్దనం, తదితర పథకాలకు నీతి ఆయోగ్ ద్వారా కేంద్ర సాయం కోరుతున్నాం . నీతి ఆయోగ్ ద్వారా సిఫారసు వెళ్తే కేంద్ర గ్రాంట్ విడుదలయ్యే అవకాశం ఉంటుంది. నీతి ఆయోగ్ నుంచి సానుకూల స్పందన ఉంది. ఏపీ విభజనలో ఏపీకి అన్యాయం జరిగింది.టీడీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఆగిపోయింది.'అంటూ బుగ్గన పేర్కొన్నారు.

# పోలీసులకు శుభవార్త

306 కేసులను ఏపీ పోలీసు శాఖ చేధించిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 57,270 ఆలయాలు ,ప్రార్థనా మందిరాలకు జియో ట్యాగింగ్ తో మ్యాపింగ్ చేశామని, అంతర్వేది రథం ఘటన అనంతరం దేవాలయాలకు సంబంధించి 33 కేసులు నమోదు అయ్యాయని ప్రకటించారు.

అందులో 27 కేసులు చేధించి తరచుగా నేరాలకు పాల్పడుతున్న 54 మంది పాత నేరస్థులను గుర్తించామని పేర్కొన్నారు. 130 మందిని అరెస్టుచేసి , 1196 మందిని బైండ్ ఓవర్ చేసినట్లు చెప్పారు. దిశా అప్లికేషన్ను 11 లక్షల మంది డౌన్లోడ్ చేసుకున్నారన్నారు. ఎస్ఓఎస్ యాప్ ద్వారా 79,648 వినతులు వచ్చాయని, వీటిలో 604 కాల్స్ పై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 122 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని, రాష్ట్రంలో జీరో ఎఫ్ఐఆర్ లు 2019లో 62 నమోదు కాగా, 2020 ఇప్పటి వరకూ 279 నమోదు అయినట్లు వెల్లడించారు. రాష్ట్రం లో నేరాల సంఖ్య 18 శాతం తగ్గిందని గౌతం సవాంగ్ ప్రకటించారు.

# అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఉద్దా జయలక్ష్మి



గాజువాక: పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 60వ వార్డ్ లో నివాసం ఉంటున్న ఉద్దా జయలక్ష్మి అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. వైకాపా పార్టీ సీనియర్ నాయకులు ఉద్దా భాస్కరరావు సతీమణి అయిన లక్ష్మి ఎన్నిక పట్ల స్థానికులు పలువురు హర్షం వ్యక్తం చేస్తు అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఈ పదవి నామినేటెడ్ చేసేందుకు కృషి చేసిన వైకాపా పశ్చిమ ఇంచార్జ్ మళ్ళా విజయప్రసాద్ కు,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కు, స్థానిక నాయకులకు,తన సామాజిక వర్గ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తనను నమ్మి ప్రభుత్వం ఈ పదవి ఇచ్చినందుకు తన సామాజిక వర్గానికి మంచి సేవలను అందించి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తానని తెలిపారు.

# దువ్వాడ వియస్ఈజెడ్ గేటు తెరవాలి

## - ఎమ్మెల్సీ మాధవ్



గాజువాక: దువ్వాడ వి ఎస్ ఈ జెడ్ గేటు మూయడం వలన స్థానిక ప్రజలు పలు ఇక్కట్లు పడుతున్నారని, తక్షణమే గేట్ తెరచి ప్రజల ఇబ్బందులను తొలగించాలని దువ్వాడ వి ఎస్ ఈ జడ్ యాజమాన్యాన్ని ఎమ్మెల్సీ మాధవ్ డిమాండ్ చేశారు. గాజువాక నియోజకవర్గ బిజెపి కన్వీనర్ డాక్టర్ కారణం రెడ్డి నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గంలో పాలు ప్రాంతాలలో మాధవ్ పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ముందుగా దువ్వాడ సెక్టర్ - 1 లో గల శ్రీ శిరిడి సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నియోజకవర్గంలో సమస్యలపై ఆరా తీశారు. దువ్వాడ లో ఉన్న వి ఎస్ ఈ జెడ్ గేటు తెరవాలని, దీనివలన స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను పరిష్కరించాలంటూ వి ఎస్ ఈ జడ్ యాజమాన్యానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాదవ్ మాట్లాడుతూ కంపెనీలో పనిచేస్తున్న చుట్టు ప్రక్కన వున్న 20 గ్రామాల ప్రజలు కోరిక మేరకు దారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పరిసర ప్రాంత గ్రామ ప్రజలు హాస్పటల్ కి వెల్లాలన్నా,ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినా 6 కిలోమీటర్లు వెళ్ళవలసి వస్తుందని గేట్ తెరవడం వలన దూరం తగ్గుతుందన్నారు. ఈ సమస్యపై కంపెనీ యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని,పై అదికారుల దృష్టికి తీసుకొనివెల్లి తమవంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరణం రెడ్డి నరసింహారావు తో పాటు, వార్డ్ అధ్యక్షుడు దాడి నూకరాజు, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు 72వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సిరసపల్లి నూకరాజు,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వర్రి లలిత, కో-కన్వీనర్ తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాఖపట్నం : (ఎన్ ఏ డి కొత్త రోడ్) 20 అక్టోబర్ 2020 : విద్యార్థి దశలోనే ప్రతీ ఒక్కరు చట్టాలపై అవగాహనా పెంచుకోవాలని లోక్ అదాలత్ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.కే.వి.బులి కృష్ణ అన్నారు. న్యాయ సేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో నగరంలోగల రామకృష్ణా మరియు శ్రీ రామకృష్ణా పాఠశాలల విద్యార్థులతో ఆన్లైన్లో నిర్వహించిన ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సులో అయన మాట్లాడారు . విద్యార్థులకు న్యాయమూర్తి ,రాజ్యాంగం, ప్రాధమిక న్యాయశాస్త్రాలపై అవగాహనా కలిపించారు. న్యాయమూర్తితోపాటు లోక్ అదాలత్ సభ్యురాలు సీనియర్ న్యాయవాది బి.పద్మజారాణి విద్యార్థుల హక్కుల గురించి వివరించారు. వీరితోపాటు కన్స్యూమర్ కోర్ట్ న్యాయాయవాది యు .యెన్ రావు గారు విద్యార్థులకు కన్స్యూమర్ కోర్ట్ విధి విధానాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణా మరియు రామకృష్ణా పాఠశాలల అధినేత ఎ. కృష్ణా రెడ్డి, ప్రిన్సిపాల్ ( జి.వి.రవీంద్రుడు వైస్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస రావు మరియు సోషల్ స్టడీస్ టీచర్ ఐ.థామస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చోడవరంలో

# గుండెపోటుతో పాత్రికేయుడు మృతి



లెక్కల పైడినాయుడు (ఫైల్ ఫోటో)

చోడవరం : చోడవరం పట్టణంలో జ్యోతి దినపత్రికకు పని చేస్తున్న పాత్రికేయుడు లెక్కల పైడి నాయుడు (50) సోమవారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. చీడికాడ మండలం, అప్పల రాజు పురం గ్రామానికి చెందిన పైడి నాయుడు గత 30 ఏళ్ల క్రితం చోడవరం పట్టణానికి వచ్చి స్థిరపడ్డాడు. అప్పటి నుంచి వివిధ దినపత్రికల్లో విలేఖరిగా పనిచేస్తూ పలువురి మన్ననలు పొందాడు. పైడి నాయుడు ఆకస్మిక మృతి పట్ల పలువురు పాత్రికేయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు విచారం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పైడి నాయుడుకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కుమార్తె కు గత రెండేళ్ల క్రితం వివాహమైంది.

## శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో

# శరన్నవరాత్రి మహోత్సవములు



విశాఖపట్నం : నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్న వరాత్రి మహోత్సవములు భాగంగా నేటి ఉదయం శ్రీ అమ్మవారు "ధైర్యలక్ష్మి" అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అమ్మవారికి కలువపూలు పూజ నిర్వహించుట జరిగినది. తదుపరి శ్రీచక్రనవవర్ణార్చన నిర్వహించుట జరిగినది. నేటి అలంకరణ దాతలు దార్ల శ్రీను రేణుక దేవిలు. రేపు 'శ్రీ విద్యాలక్ష్మి' అలంకారములో అమ్మవారు దర్శనమిచ్చేదరు. అలాగే అమ్మవారికి పుష్పయాగం పూజ నిర్వహింపబడును.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిణి యస్.జె.మాధవి. సహాయ కార్యనిర్వహణాధికారి వి.రాంబాబు, వి.బి.వి.రమణమూర్తి, పర్యవేక్షకులు ఏ.త్రిమూర్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**గమనిక:** శ్రీ దేవి శరన్న వరాత్రులు సందర్భంగా ఉ.. 9.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం... వరకు రోజుకొక అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చేదరు, ఈ సమయంలో భక్తులకు గర్భాలయ ప్రవేశం లేదు. భక్తులు గమనించి సహకరించమనవి. యధావిధిగా ఉదయం 5.00 గం.లకు పంచామృతాభిషేకం, ప్రతి శుక్రవారం జరుగు ఉంభిషేక సేవ ఉదయం 7.00 గం.ల నుండి 8.00 గం..ల వరకు మరియు సాయంత్రం 6.00 గం.లకు పంచామృతాభిషేకం నిర్వహించ బడును. ఉదయం 8.00 గం.ల నుండి 9.00 గం..లవరకు శరన్న వరాత్రులలో శ్రీ అమ్మవారికి అలంకరణ చేయు సమయము నందు దర్శనములు నిలిపివేయబడును. ఈ విషయాన్ని యావన్మంది భక్తులు గ్రహించి సహకరించే ప్రార్ధన.

# శ్రీముఖలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో 'వేద పురుష సప్తాహ యజ్ఞం'



విశాఖసిటీ : శ్రీముఖలింగం గ్రామంలో శ్రీ ముఖలింగేశ్వర ఆలయం ప్రాంగణంలో వారాహి పాదాల వద్ద వేద పురుష సప్తాహ యజ్ఞం లో మంగళవారం కార్యక్రమం లోకకల్యాణార్థం కుష్మాండ దేవి నరదిష్టి రహిత శాంతి హెూమం లోకకల్యాణార్థం కరోనా రహిత భారత్ గా మారాలని వైయస్సార్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు విజయవంతం అవ్వాలని ప్రభుత్వంపై ప్రతి పక్షాలు దిష్టి పోవాలని మూడు పర్యాయాల వరకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వ పాలన కొనసాగాలని. కేంద్ర ప్రభుత్వ నిధులు పుష్కలంగా రావాలని, ప్రత్యేకంగా మంగళవారం హెూమం నిర్వహించడం జరిగింది. యజ్ఞకర్త ఆలయ అర్చకులు నాయుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు బంకుపల్లి భూషణ్ శర్మ, అర్చకులు ఎస్.వెంకటేశం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాకామేశ్వర పీఠంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం



విశాఖపట్నం : శ్రీ మహాకామేశ్వర పీఠంలో శ్రీ దేవీ శరన్నవ రాత్రుల్లో 4వ రోజు శ్రీ మహా కామేశ్వర పీఠంలో రుద్రాభిషేకం, అఖండ క్షీరాభిషేకం, కనక భార్గవి అమ్మవారికి ప్రత్యేక అభిషేకము నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. పీఠంలో నవగ్రహ దేవతారాధన, మహా లింగార్చన జరిగింది. కాలసర్పదోష నివారణ నాగశాంతి మహాయజ్ఞము నిర్వహిం చారు. హైదరాబాద్ నుంచి పూజకు తరలివచ్చారు. కోటి కుంకుమార్చనలో అనేకమంది స్త్రీలు పాల్గొన్నారు. సాయంత్రం నవావరణార్చన జరిగింది. దశవిధ హారతులు సమర్పించారు. మంత్రపుష్పం, నీరాజనంతో ఈ రోజు కార్యక్రమములు ముగిశాయి.

# రైతులపై భారం పడకుండా ఉచిత విద్యుత్



అచ్యుతాపురం : రైతులపై భారం పడకుండ వ్యవసా యానికి ఉచిత విద్యుత్ రానున్న 30 ఏళ్లపాటు అమల వాలన్న ఉద్దేశ్యంతో 10 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని వీటిపై రైతులకు అవగాహన కలిపించాలని విద్యుత్ శాఖ ఈఈ జి.సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల కార్యలయంలో ఉచిత విద్యుత్ పథకం మండలకమిటీ సమావేశం తహశీల్దార్ టి నారాయణరావుతో కలిసి నిర్వహించారు. అనంతరం ఉచిత విద్యుత్ పథకం గోడపత్రికలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి వ్యవసాయ మోటార్లకు మీటర్లు ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్, విద్యుత్ శాఖ ఏఈ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గాజువాక ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి



సమీక్షా సమావేశం లో నాగిరెడ్డి

గాజువాక: నియోజకవర్గంలో ప్రతిప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతామని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బిసి రోడ్ టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన కల్గిన నష్టాలు, ప్రమాదాలు, తీసుకున్న చర్యలు పై ప్రభుత్వ అధికారులు, జోన్5 జోనల్ కమి షనర్ తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో గాజువాక నియోజకవర్గం కోసం 29 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల గాజువాక నియోజకవర్గం లో చాలా వరకూ రోడ్లు డ్రైనేజీలు అని కూడా దెబ్బ తినడం జరిగిందిని దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లడంతో రాష్ట్ర ప్రభు త్వం వెంటనే స్పందించి పదిహేను కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది తెలిపారు. దెబ్బతిన్న అన్ని ప్రాంతాలను పున రుద్దించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని, భాదితులకు ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహ కారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్సీ శ్రీధర్, ఇఇ వేణు గోపాలరావు, గాజువాక వైసీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి , వైకాపా నాయకులు మంత్రి రాజశేఖర్, మార్డుపూడి పరదేశి, రెడ్డి జగన్నాథం, రాజన వెంకట రావు, దొడ్డి రమణ, చిత్రాడ వెంకట రమణ, తాపీయ బ్రహ్మయ్య భూపతి రాజు సుజాత, గొందేశి శ్రీనివాస్ రెడ్డి(బుజ్జి), ఓలేటి నూకరాజు, రంభ నారాయణ మూర్తి, మంత్రి శంకర్ నారాయణ, ఇమ్రాన్, మెడికల్ బాబు, చందు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు శానిటైజర్ స్టాండ్ వితరణ



గాజువాక: పెదమడక సూది కొండపై వెలసిన శ్రీ మాత దుర్గా భవాని ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులుకు కోవిడ్-19 నిబంధనలుకు చేతులు శుభ్రపరుచుటకు శానిటైజర్ స్టాండ్,శానిటీజర్ ను స్టీల్ప్లాంట్ సీనియర్ మేనేజర్, సర్వహిత చారిటిబుల్ ట్రస్ట్ డైరెక్టర్ జామి గణేష్ మంగళవారం ఆలయ కమిటీ ఛైర్మన్ బల్లా పైడిరాజుకు అందజేశారు.

ఈ సందర్భంగా జామి గణేష్ మాట్లాడుతూ ఎంతో ప్రశాంత వాతావరణం కలిగి విజయవాడ కనకదురా ్గదేవిలా అలంకరణలు ఈ ఆలయంలో చేపట్టడం ఎంతో అభినందనీయమని,శ్రీ భవాని ఆశీస్సులు స్థానిక పుర్రపజలు కలగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏ డి సి ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, ఆగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వైస్ హెచ్.ఎం. వి.ప్రసాద్, మోటూరి లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

# వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం



భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 56 బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి యొక్క కులాలను గుర్తించి వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పై అందుకు కృతజ్ఞతగా అన్ని కులాలకు సంబంధించిన వైయస్సార్ సిపి నాయకులు అందరూ కూడా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు పిలుపు మేరకు మంగళవారం. భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో భీమిలిలో ఉన్నటువంటి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గవిగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారుఅలాగే జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి అవంతి శ్రీనివాసరావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేషన్ లో భాగంగా వివిధ కులాలకు సంబంధించిన డైరెక్టర్లను ఇన్చార్జ్ అయినటువంటి మహేష్ వై సిపి నాయకులు శాలువాలు వేసి పూలదండలతో సత్కరించారు

ఈ కార్యక్రమం లో భీమిలి నియోజకవర్గ వై. .సీ.పీ నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ దాట్ల పెదబాబు , భీమిలి జీవీఎంసీ 2 .4వ వార్డుల అభ్యర్థులు శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి దౌలపల్లి ఏడుకొండలు , మైలపల్లి షణ్ముఖ రావు, ప్రసాద్ , నర్సింగరావు, జీరు వెంకట రెడ్డి, వాసుపల్లి కొండ బాబు. విజయ్, యలమంచిలి సూర్య నారాయణ, లక్ష్మణరావు, రమేష్, రామ సూరప్పడు అప్పల నాయుడు, గోపాలరావు, గౌరీ నాయుడు, ఆర్.ప్రభాకర్ నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ వారాలు

భీమునిపట్నం : శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ వారాలు (పసుపు-కుంకుమ) మంగళ వారం ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఆలయ పూజారి ఒమ్మి ఆదిలక్ష్మి కాళ్ళవీధిలో ఉన్న చదును పట్టునుంచి అమ్మవారిని ఆలయంలోకి తీసుకుని వచ్చారు. అనంతరం నాగవంశం వెల్ఫేర్&డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు అప్పలకొండ, మాజీ కోర్పరేటర్ బొడ్డు అప్పలనాయుడు పూజలు ప్రారంభించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. నాగ వంశీయుల కులదేవత మరిడిమాంబ ఉత్సవాలు జరగవలసియున్నది, కానీ కరోనా నేపథ్యంలో కుల పెద్దలు వారాలు మాత్రమే నిర్ణయించడం తో ఈ వారాలుతో సరిపెట్టుకున్నారు. భక్తులు,నాగ వంశీయులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గాడు తాతినాయుడు, ముత్యాలరావు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

### రాజరాజేశ్వరిదేవి అవతారంలో

# కన్యకాపరమేశ్వరి అమ్మవారు



విశాఖపట్టణం : వన్ టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో వున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆలయం లో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నాల్గవరోజైన మంగళవారం అమ్మవారు రాజ రాజేశ్వరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం లో తెల్లవారు జామున మూడు గంటలకు మూలవిరాట్ కు 108 రకాల ద్రవ్యములతో, పలురకాల పండ్ల రసములతో ప్రత్యేక అభిషేకం నిర్వహిం చిన పిదప ప్రత్యేక పూజా ధికాలు నిర్వహించి అమ్మవారిని వివిధ రకాల పుష్పముల తో సుంద రంగా రాజరాజేశ్వరి దేవి రూపంలో అలంకరించి 108 స్వర్ణ పుష్పముల తో అర్చన గావించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో చండీపారాయణం, బాలాత్రిపురసుందరి జపం, దేవీభాగవతం ఆస్థాన అర్చక బృందం పఠించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో ఆలయ మహిళా విభా గం సభ్యులు లలితాసహస్రనామ పారాయణం చేశారు. ఆలయంలో పూజాధి కాలు యావత్తూ ప్రధానా చార్యులు ఆర్.బి.బి.కుమార్ శర్మ నేతృ త్వంలో జరిపించారు.

కరోనా కారణంగా మహిళలచే సామూహిక పూజలు నిర్వహించడం లేని కారణంగా పరోక్ష పద్ధతిలో తమగోత్ర నామాలు నమోదు చేసుకున్న సుమారు 350 భక్తుల పేరిట ఆల యంలో అర్చ కులు పూజలు నిర్వహించి నట్లు ఆలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయు తులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్ మరియు దోమా వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో ఉద యం మరియు సాయంత్రం హోమం నిర్వహించారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా సామాజిక దూరం పాటిస్తూ దర్శనభాగ్యం కల్గించారు. బుధవారం నాడు అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనమి స్తారని ఆలయ నిర్వా హకులు తెలిపారు.

### ఈనెల 24న ఉక్కులో 'బతుకమ్మ సంబురాలు'

గాజువాక : తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉక్కునగరం సెక్టార్ - 8 లోని ఇందిరా గాంధీ పార్కు లో ఈ నెల 24 శనివారం తేదీ సాయంత్రం 6 గంటలకు బతుకమ్మ సంబు రాలను ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశామని సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి.ఆనంద్ ఒక ప్రకటనలో తెలి పారు. ప్రతీ ఏటా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబు రాలను నిర్వహిస్తున్నామని అన్నారు. విశాఖ ఉక్కు కర్మా గారంలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల కుటుంబాలు ఈ వేడుకలలో పాల్గొనాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

# ప్రజాసేవలో నేను సైతం అంటున్న బత్తిలి

### సొంతనిధులు వెచ్చించి గుంతలు పూడ్చివేత



పరవాడ : పరవాడ మండ లములో పలు చోట్ల రహదారి మద్యలో గుంతలు పడి పలువు రుకు గాయాలు కాగా ఇటీవలే ఇద్దరు మృతి చెందిన సంగతి అందరికీ తెలిసిందే. దీనిపై ట్రాఫిక్ పోలీసులు అదేశాలు మేరకు స్థానిక ఎస్ ఐ రామకృష్ణ పిలుపుమేరకు పి.యస్.రాజు అర్మీ సభ్యులు, స్థానిక కంట్రాక్టర్ బత్తి అప్పారావు గుంతలు పూడ్చి ప్రజాసేవను చాటుకున్నారు. ఈయన చేసే సేవలుపట్ల పలు వురు వాహనదారులు హర్షం వ్యక్తము చేశారు.

# ఎస్ఐ కు అభినందనల వెల్లువ



దేవరాపల్లి : స్థానిక పోలీస్ స్టేషన్ కు నూతనంగా బదిలీపై వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ పైలా సింహాచలం ను దేవరాపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రి సత్యం, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబురావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి షీల్డ్ తో సత్కారించారు. అనంతరం ఎస్ఐ కు అభినంద నలు తెలిపారు. అదే విధంగా మండల అంబే ద్కర్ యూత్ నాయకులు దువ్వాడ అనిల్ ఎస్ఐ ను కలిసి అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో...

దేవరాపల్లి పిఎసి ఎస్ అధ్య క్షులు దాసరి గోపి, ఏ.కొత్తపల్లి గ్రామం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల సత్య వెంకటరమణ, బోయిల కింతాడ వైఎస్సార్ పార్టీ నాయకులు బొబ్బిలి రాము తదితరులు పాల్గొన్నారు.

### మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ




### హర్షం వ్యక్తం చేసిన స్థానికులు

చోడవరం : పట్టణంలోని ఎడ్ల వీధి రామాలయం వద్ద మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద లకు నిత్యావసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. సంస్థ స్టోర్ ఇంచార్జ్ తహసిల్ అహ్మద్, మార్కెటింగ్ మేనేజర్ జిఎస్ నాయుడు, నవీన్, బొంతు ప్రసాద్, స్థానిక పెద్దలు బొంతు దేముడు బాబు తది తరుల చేతుల మీదగా 70 మంది పేదలను గుర్తించి ఒక్కొక్కరికి కిలో కందిపప్పు, 3 కిలోల బియ్యం, గోధుమపిండి, పంచదార, కొమ్ము శెనగలు, ఆయిల్ ప్యాకెట్ లను పంపిణీ చేశారు. నిత్యావసర సరుకుల పంపిణీపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ ప్రతినిధులు మాట్లాడుతూ సి ఎస్ ఆర్ చారిటీ ద్వారా నిరుపేదలకు స్కాలర్షిప్లు అందిస్తున్నామని, అలాగే నిరుపేదలైన కిడ్నీ, క్యాన్సర్ రోగులకు ఉచితంగా వైద్యము అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత ఈ ర్లీ శ్రీను, గండి నాయుడు, గొర్లె సుధాకర్ పాల్గొన్నారు.



24వ వార్డు లో మట్ట వెంకటప్ప సచివాలయం లో జివియంసి కమిషనర్ మేడం పీడీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు వైఎస్సార్ భీమా లో నమోదు అయినా సభ్యులకు అకౌంట్ లేని వాళ్లకు ప్రతి వార్డులోని జీవీఎంసీ సిబ్బంది డిఎంసి నాగరాజు, కుమార స్వామి, ఏపిడి నాగమణి మేడం ఆధ్వర్యంలో జీరో అకౌంట్స్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బెహరా వెంకటరత్నం, బీమా మిత్ర శ్రావణి దేవి, వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీ లు ప్రసాద్, నాగేశ్వరావు ఆర్పిలు మంగ, కనకమహాలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో బీసీలకు పెద్ద పీట

### - సిఎం చిత్రపటానికి పాలాభిషేకం - కార్పొరేషన్ డైరెక్టర్లుకు ఘన సత్కారం



దేవరాపల్లి : మాడుగుల నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన రాష్ట్ర బీసీ కులాలు 56 కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పూర్తి పాలకమండలి ప్రకటించి పెద్ద పీట వేశారని వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు బూడి ముత్యాల నాయుడు సహకారంతో మాడు గుల నియోజకవర్గానికి కొప్పలవెలమ సామాజిక వర్గం నుంచి డైరెక్టర్ గా దేవరాపల్లి గ్రామానికి చెందిన వరదపు రెడ్డి సింహాచలం నాయుడు (డాక్టర్ సింహాచలం నాయుడు) అలాగే గవర సామాజిక వర్గం నుంచి యం.అలమండ గ్రామానికి చెందిన దాడి జగన్, తూర్పు కాపు సామాజిక వర్గం నుంచి ఎం. కోడూరు గ్రామం నుంచి గొల్లవిల్లి ప్రభావతి, శెట్టి బలిజ సామాజిక వర్గం నుంచి దేవరాపల్లి గ్రామం నుండి సిమ్మ అప్పన్న, తెలుకుల సామాజిక వర్గం నుంచి తారువ గ్రామం నుంచి కొమ్మనాపల్లి భాస్కర్రావు (ప్రసాద్) బోర్డు డైరెక్టరులుగా ప్రభుత్వం నుంచి ఆమోదం తెలిపి ప్రకటించడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ను ఏ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరాపల్లి ఇరిగేషన్ బంగ్లా వద్ద ఆయన చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. డైరెక్టర్లను వైసీపీ నాయకులు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపిపి అభ్యర్థి కిలపర్తి రాజేశ్వరి , మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రి సత్యం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబు రావు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవుగడ్డ రామ్మూర్తి నాయుడు, అవుగడ్డ కోటిపల్లి నాయుడు, చింతల సత్య వెంకట రమణ, బండారు దేముడు నాయుడు, దాసరి గోపి, కోటాన వెంకట రమణ (ఎల్ఐసి) వేచలపు అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### సమాజంలో నిజాయితీగా వ్యాపారం చేసి

# వినియోగదారుల కు నాణ్యమైన సేవలందించాలి

### కెఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : సమాజంలో నిజాయితీగా వ్యాపారంచేసి వినియోగదారుల కు నాణ్యమైన సేవలందించాలని జీవీఎంసీ 32వ వార్డ్ వైస్సార్సీపీ నాయకుడు,కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు ఆకాంక్షించారు. మంగళవారం వార్డ్ పరిధిలో నేలమ్మవేపచెట్టు వద్ద సీనియర్ కార్యకర్త చిట్టమ్మ, సాయిల డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం దుకాణాన్ని కందుల నాగరాజు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి కావాలని,వినియోగదారులకు నమ్మకమైన సేవలందించడం ద్వారా వారి మనసు దోచు కోవచ్చ న్నారు.నాణ్యమైన సరకులు, వినియోగ దారులకు అందుబాటు ధరలలో విక్రయిం చాలని దుకాణదారులకు నాగరాజు సూచిం చారు. అలాగే కరోనా జాగ్రత్తలు పాటించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.

తమ దుకాణాన్ని ప్రారంభించిన నాగరాజుకు చిట్టమ్మ,సాయి లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవంలో రామకృష్ణ, ఇంకా శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని వ్యాపారం అభివృద్ధి చెందా లని చిట్టమ్మ సాయి లకు శుభాభినందనలు తెలిపారు.

# నాగవంశీయుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా

### కార్పొరేషన్ ఛైర్పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ



భీమునిపట్నం : అందరికీ అందుబాటులో ఉంటూ నాగవంశీయుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని ఏపీ నాగవంశం సంక్షేమం మరియు కార్పోరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ చెప్పారు. మంగళవారం భీమిలి మండలం దాకమర్రి జగన్ యూత్ ఆహ్వానంపై ఆగ్రామానికి మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంతి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నాగవంశీయులు ఆర్థిక, సామజిక, విద్యా రంగాలలో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలను మనవంశీయులకు అందేలా చేస్తానన్నారు. ఈసందర్భంగా మహాత్మ జ్యోతీ బాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. ఈకార్యక్రమంలో నాగవంశ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బొడ్డు అప్పల నాయుడు, ఏపీ నాగవంశ సంక్షేమ సాధన సమితి అధ్యక్షులు ముని శ్రీరామకృష్ణ, కన్వీనర్ ఎర్నింటి కృష్ణ, కాళ్లగోపి, మొకర సన్యాసినాయుడు, చెల్లూరి నాని, కంటుభుక్త పైడిశెట్టి, దాకమర్రి జగన్ డీజే యూత్ అధ్యక్షులు కాళ్ళ దుర్గారావు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అచ్చెన్నాయుడు నియామకం పట్ల హర్షం



గవిరెడ్డి రామానాయుడు

దేవరాపల్లి : తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కింజ రాపు అచ్చెన్నా యుడు నియామకం పట్ల మాడుగుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు హర్షం వ్యక్తం చేశారు. దివంగత నేత ఎర్రన్నా యుడు బాటలో తెలుగుదేశం క్యాడర్ కు వెన్నంటి ఉంటూ నిర్బంధాలను తట్టుకుని ఎదురు నిలిచిన అచ్చెన్నాయుడు ను అధినేత చంద్రబాబు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం శు భపరిణామం అన్నారు. ఎందరో అనుభవజ్ఞులతో పార్టీ నిర్ణయాత్మక శక్తి అయిన పొలిట్ బ్యూరో ఏర్పాటు చేయడం చేశామని అన్నారు. అచ్చెన్నాయుడు ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం గొప్ప నిర్ణయం అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ అనుభవం తో తెలుగుదేశం పార్టీకి అన్ని స్థాయిల్లో జవసత్వాలు తీసుకువస్తారని ఆయన నాయకత్వంలో కార్యకర్తలు మరింత చురుగ్గా పార్టీ సేవలు అందిస్తారని మాడుగుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు.

# అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు రాష్ట్రంలో అమలు చేయాలి

### భాజపా నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి

భీమునిపట్నం : రాష్ట్ర ప్రభుత్వం 159 కులాలుగా ఉన్నటువంటి వెనుకబడిన కులాలు వారికి 56 కుల కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ అలాగే కేంద్రం కల్పిం చిన (అగ్రవర్ణ పేదలకు) పది శాతం రిజ ర్వేషన్లు ఇ డ బ్ల్యు ఎస్ రాష్ట్రంలో అమలు పరచాలని భాజపా విశాఖపట్నం నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదల కోసం ఇడబ్ల్యు ఎస్ పది శాతం రిజర్వే షన్లును మన రాష్ట్రంలో అర్హులైన అగ్రవర్ణ పేదలకు కల్పించాలనీ, అదేవిధంగా ప్రజా స్వామ్యాన్ని నడిపిస్తున్న విన్నవించారు.

## బాలల భద్రత అంశంపై పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం : బాలల భద్రత అంశాలపై అందరూ అవగాహన పెంపొందించుకోవాలని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమరనాథ్ సూచించారు. మంగళవారం మింది లో బాలల భద్రత అంశాలపై రూపొందించిన పోస్టరను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గుడివాడ అమర్నాధ్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ తో పాటు, బాలల భద్రత అంశాలపై అందరూ బాధ్యత తో మెలగాలని కోరారు.బాలల పై పెరుగుతున్న అకృత్యాలను అందరూ ఎదురించాలని సూచించారు. ధరణి సంస్థ కార్యదర్శి బి.హరివెంక రమణ మాట్లాడుతూ నగరంలో వంద మురికివాడల్లో బాలల శారీరక, సామాజిక భద్రత అంశాలపై అవగాహనకు ప్రచార కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు.

కార్యక్రమంలో ధరణి సంస్థ సభ్యులు రాంబాబు పాల్గొన్నారు.

## జివిఎంసి ప్రజారోగ్య విభాగపు పనితీరును సమీక్షించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం : స్వచ్ఛ సర్వేక్షణ్ -2021లో ప్రధమ స్థానమే లక్ష్యంగా పని చేయాలని జివిఎంసి కమిషనర్ డా. జి.సృజున ఆదేశించారు. మంగళవారం విఎంఆర్డీఏ ఎరీనా చిల్డ్రన్ థియేటర్ లో శానిటరీ ఇన్స్పెక్టరులు, శానిటరీ కార్యదర్శుల సమావేశంలో మాట్లా డుతూ, స్వచ్ఛ సర్వేక్షణ్ -2021లో ప్రధమ స్థానం సాధించాలంటే శానిటరీ ఇన్స్పెక్టరులు, వార్డు శానిటరీ కార్యదర్శులు ఇప్పటి నుండే పనిచేయాలని ఆదేశించారు. ఓడబ్ల్యూఎంఎస్ స్కానింగు గేట్స్ తక్కువుగా ఉన్న 10 వార్డులను గుర్తించి ఆయా వార్డు శానిటరీ ఇన్స్పెక్టరులకు షో కాజ్ నోటీసు ఇచ్చి 3 రోజులలోగా వివరణ తీసుకోవాలని అదనపు కమిషనర్ వి. సన్యాసి రావు ఆదేశించారు. మరల రిపీటు అయితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పలు వారులలోని స్కేనర్లు కనిపించక పోవడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తపరుస్తూ మొత్తం 1950 స్కేనర్లు ఉండాలని, కనిపించకుండా పోయిన స్కేనర్ల ను వెంటనే పోలీసు కంప్లైంట్ ఇచ్చి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి నంబరు తీసుకోవా లన్నారు. వార్డు కార్యదర్శులు ఉదయం 6గం.ల నుండే విధులలో హాజరు కావాలని అన్నారు. వార్డు కార్యదర్శులు స్థానికంగా ఉండాలని ఆదేశించారు. స్కేనింగు గేట్సు తక్కువుగా ఉన్న వార్డు పరిధిలోని సచివాలయాల శానిటరీ కార్యదర్శుల డైరీలను పరిశీలించారు. డైరీ లేకుండా వచ్చిన 36వ వార్డు శానిటరీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తపరుస్తూ సమావేశం నుండి బయటకు పంపించారు. ఉద్యోగంలో చేరి సంవత్సరకాలం పూర్తి అయినప్పటికీ వార్డు శానిటరీ కార్యదర్శులు తమ విధులపై పూర్తి అవగాహన లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇకపై అలా జరగకూడదని హెచ్చరించారు.అదనపు కమిషనర్ డా.వి. సన్యాసిరావు మాట్లాడుతూ సర్వీసు రిక్వెస్ట్ లు 40కి పైగా సచివాలయాలలో ఒక్కటీ నమోదు అవక పోవడం పై ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇక ప్రతీ వార్డులోని సర్వీసు రిక్వెస్ట్ నమోదు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. సర్వీసు రిక్వెస్ట్ లో సమాదానం ఒకే పదంలో కాకుండా, 2 లేక 3 వాక్యాలలో ఉండాలని సూచించారు. సి.ఎమ్.ఓ.హెచ్ డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి మాట్లాడుతూ జాబ్ చార్టు ప్రకారం ఉదయం 6గం. ల నుండే శానిటరీ కార్యదర్శులు విధులలో ఉండాలని, డైరీలో ప్రతీ రోజూ చేసిన పని వివరాలు ఉండాలన్నారు.

శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టరులు, వార్డు శానిటరీ కార్యదర్శులు, ఒక టీంగా కూర్చొని మైక్రో పోకెట్స్ వైజ్ పని వివరాలు చర్చించుకోవాలన్నారు. బయట ఏరియాలలో ఎక్కడ బడితే అక్కడ చేపల వ్యాపారం జరుగుతుందని, అలా జరగకుండా సచివాలయ శానిటరీ కార్యదర్శులు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, సి.ఎమ్.ఓ.హెచ్ డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, ఏ.ఎం.ఓ.హెచ్.లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టరులు, వార్డు శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో సువర్ణాధ్యాయం

-- దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం

-- బీసీలకు రాజ్యాధికారం జగన్‌తోనే సాధ్యమైంది

-- చంద్రబాబు హయాంలో బీసీలకు అన్యాయం జరిగింది

-- విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు



అక్కయ్యపాలెం: స్వతంత్ర భారత చరిత్రలో నేడు ఒక సువర్ణ అధ్యాయం, అనగారిన (బీసీ) వర్గాలకు రాజ్యాధికారం అనే నినాదంతో సీఎం జగన్ అన్ని బీసీ కులాలకు గుర్తింపును తీసుకువచ్చారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేక రాజు తెలియజేశారు.

మంగళవారం బి.సి కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు జాబితాను ప్రకటించిన సందర్బంగా కె.కె రాజు ఆధ్వర్యంలో జాతీయ రహదారి తాటిచెట్లపాలెం జంక్షన్ నుండి ధర్మానగర్ వరకు భారీర్యాలీగా వెళ్ళి వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం జరిగిన సమావేశంలో కె.కె రాజు మాట్లాడుతూ అన్నివర్గాల అభివృద్ధి కి కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి బి.సి కార్పొరేషన్ ఏర్పాటు తో చరిత్ర సృష్టించారని కె.కె రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బి సి లకు అగ్రస్థానం కల్పించిన ఘనత వై.యస్ జగన్మోహన్ రెడ్డి కె దక్కిందని బి.సిలు అందరూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి కి రుణపడి ఉంటారని అన్నారు. చంద్రబాబు బి.సిలకు ఏమి చేశారు అన్న విషయం ఆత్మపరిశీలన చేసుకోవాలని బి.సిలను చంద్రబాబు వెనకబడిన వారిగా భావిస్తే సీఎం వై.యస్ జగన్మోహన్ రెడ్డి వెన్నుముకగా భావించారని అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్లు, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ అంటే బ్యాక్వర్డ్ కాదు బ్యాక్ బోన్

- సీఎం జగన్ బీసీల పక్షపాతి

- శ్రీకాకుళంలో పేరాడ తిలక్ కు ఘనస్వాగతం



శ్రీకాకుళం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీ ల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు.

రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా నియమింపబడిన పేరాడ తిలక్ మొట్టమొదటిసారిగా తన సొంత జిల్లా అయిన శ్రీకాకుళానికి చేరుకున్నారు. ఆయనకు జిల్లాలోని కళింగ కుల పెద్దలు ఘన స్వాగతం పలికారు. శ్రీకాకుళం ముఖద్వారం లో ఉన్న కళింగ జాతి ఆరాధ్యుడు, మాజీ ఎంపీ స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాల్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేరాడ తిలక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బి సి ల సంక్షేమం కోసం కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్ నిర్ణయాన్ని హర్షిస్తూన్నామన్నారు.

దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒకేసారి పెద్ద ఎత్తున 139 బిసి కులాలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం సంచలన నిర్ణయమని ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి మాట నిలబెట్టుకున్నారని అన్నారు.

బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసి వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసే విధంగా నామినేటెడ్ పదవులు కేటాయిస్తూ సీఎం జగన్మోహన రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అదేవిధంగా 50 శాతం పదవులు మహిళలకు కేటాయించి మహిళలను కూడా భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వాల మాదిరి బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకోకుండా ,బీసీల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి పని చేస్తున్నారని బ్యాక్వర్డ్ క్లాస్ట్ లు గా ఉన్న బీసీలను బ్యాక్ బోన్ గా మార్చిన ఘనత జగనన్న కు దక్కించుకున్నారు.

ఈ కార్యక్రమంలో కళింగ కుల పెద్దలు, స్థానిక బిసి నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసి పీటీజీ గ్రామాలు

### రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలని కాంగ్రెస్ డిమాండ్



అరకులోయ : డుంబ్రిగుడ మండలం గుంటసీమ పంచాయతీ తాడ్డ గ్రామంలో తోపాటు వివిధ గ్రామాల్లో రైతు వ్యవసాయ 2 కోట్ల సంతకాల సేకరణలో పరిశీలించగా 2017 నుండి ఇప్పటి వరకు వినతి పత్రాలు ఇవ్వడం మిగిలింది తప్ప నేటికి గిరిజనుల సమస్యలు పరిష్కారం కాలేదు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు తరుచుగా వచ్చి చూసి సమస్యలను తెలుసుకొని హామీలు ఇచ్చి వెళ్ళడం తప్ప గ్రామాల అభివృద్ధి శూన్యమని గ్రామస్థులు కాంగ్రెసు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు అరుకు పార్లమెంటు జిల్లా ఇన్‌ఛార్జి పాచిపెంట శాంత కుమారికి గోడు వినిపించారు. గుంట సీమ నుండి తాడ్డ గ్రామమునకు సుమారుగా 5 కిలోమీటర్లు వస్తుంది దీనికి అనుకొని 5 గ్రాములున్నాయి అనారోగ్యం అపత్కాల పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లడానికి వీలులేని విధంగా ఉంది నిత్యావసర సరుకులు తెచ్చుకోవడానికి ఇతర పనులకు వెళ్లడం కూడా తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవటంలేదు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కు,ఐ.టీ.డీ.ఏ పాడేరు ప్రాజెక్టు అధికారి వారుకు కూడా తెలియ పరచడం జరిగింది కానీ ప్రభుత్వ అధికారుల నుండి ప్రజాప్రతినిధుల నుండి ఎటువంటి స్పందన రాలేదు కాబట్టి గ్రామస్తులు అందరూ కలిసి సుమారుగా 30 రోజులు వరకు మేమే రోడ్డు నిర్మించుకోవడం జరిగిందని ఈ పనికి ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేయగలుగుతారని తెలియజేశారు.అదేవిధంగా వెనుకబడిన గిరిజన జాతికి చెందిన (పీటీజీ కోదు) కులమునకు చెందిన వారుకు కుడా ప్రభుత్వం ఐ.టి.డి.ఎ కేటాయించిన ప్రత్యేక నిధులు ఏమౌవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా మా గ్రామం నుండి గుంటసీమకి వెళ్లి చదువుకునే విద్యార్థులు సుమారుగా 50 మంది ఉన్నారు కొండెక్కి దిగి వెళ్లాలంటే చాలా భయంగా ఉంటుందని మార్గ మధ్యలో ఏం జరుగుతుందో తెలియదు.నిత్యం ఈ అడవుల్లో జంతువులు తిరుగుతుంటాయి. కాబట్టి మా ఊర్లోనే ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులు తెలియ పరిచామని అన్నారు ఇప్పటివరకు ఎటువంటి సమాధానం అధికారుల నుండి రాలేదు అలాగే గర్భిణీ స్త్రీలు సుమారు 8 మంది చిన్నపిల్ల లు1 నుండి 4 సంవత్సరంగాల విద్యార్థులు 35 నుండి 40 వరకు ఉన్నారు.ప్రభుత్వ పోషకాహారం అందక పోవడం చాలా దురదృష్టకరం దిని వల్ల మినీ అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయమని ప్రభుత్వ అధికారులకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కు మరియు ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారికు వినతి పత్రం అందజేసి ఉన్నాము నేటికీ కల్పించలేదు.

మంచినీరు సౌకర్యం లేకపోవడం మేమే స్వయంగా ఊట గెడ్డ నుండి ఊరి వరకు తీసుకొచ్చి వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టడం జరిగింది.ఈ పనికి కుడా ప్రభుత్వం వారు నిధులు మంజూరు చేయాలి అని గ్రామస్తులు అందరూ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారు రోడ్డు సౌకర్యం మినీ అంగన్వాడి సెంటర్ ప్రభుత్వ పాఠశాల, మంచినీటి సౌకర్యం తక్షణమే ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తర్పున కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో డుంబ్రిగుడ మండల కార్యదర్శి కొర్ర భగవన్, పాంగి.జగ్గరావు, పాంగి నరసయ్య, పాంగి.రామరావు, బాబురావు ఆదిమూర్తి, కృష్ణరావు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్ఆర్.పురం పంచాయతీలలో

## ఐటిడిఏ పాడేరు పీవో సందర్శన

అనంతగిరి : బీంపోలు కాశీపట్నం ఎన్ ఆర్ పురం పంచాయతీలలో ఐటిడిఏ పాడేరు పీవో మంగళవారం సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా వెల్‌నెస్ సెంటర్ యొక్క నిర్మాణ స్థితిగతులను పరిశీలించారు మరియు గత కొద్ది రోజుల క్రిందట బుడిమామిడి వలస గ్రామంలో కాళ్లవాపు మరణ సంఘట జరిగిన గృహము ను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇటువంటి మరణ సంఘటనలు ఇక ముందు జరగకూడదని భీమవరం పిహెచ్‌సి వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు, గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది,భీంపోలు ఆశ్రమపాటశాలను సందర్శించి నాడు నేడు పనులను పరిశీలించి పనులు బాగా జరుగుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతీ రాజ్ ,ఏఈఈ మాణిక్యం వర్క్ ఇన్స్పెక్టర్ కుమార్ రాజా,ఏఈఈ అప్పలనాయుడు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ నిర్మాణ కాంట్రాక్టర్లు గ్రామస్తులు సచివాలయం సిబ్బంది పలువురు పాల్గొన్నారు,

# కోటబొమ్మాళి లో శ్రీశ్రీశ్రీ కొత్తమ్మతల్లి అమ్మవారి జాతర ఉత్సవాలు

**కుటుంబ సమేతంగా అమ్మ వారికి ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలు సమర్పించిన టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్ మరియు మత్స్య& పశుసంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు**



విశాఖసిటీ : కోటబొమ్మాళిలో శ్రీశ్రీశ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారి జాతర ఉత్సవాలు సందర్భంగా అమ్మ వారికి కుటుంబ సమేతంగా ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలు సమర్పించిన టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్ మరియు మత్స్య& పశుసంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు కుటుంబ సమేతంగా కొత్తమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఏసీ, ఆలయ ఈవో, ఆలయ ఛైర్మన్ మరియు తదితర సిబ్బంది అలాగే పలువురు కోటబొమ్మాళి మండల గ్రామ పెద్దలు, వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. తదుపరి కుటుంబ సమేతంగా కస్తూరిపాడు లో గల కొత్తమ్మ తల్లిని దర్శించుకున్నారు.

# ఎంజె పురంలో పంట నష్టం అంచనా



అచ్యుతాపురం : ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా మండలంలో ఎం.జె పురంలో మంగళవారం వరి పంట నష్టాన్ని అంచనా వేసేందుకు ఏఈఓ సూర్యనారాయణ మంగళవారం వరి పొలాలను పరిశీలించారు.

ఆయనతో పాటు వైసిపి నాయకులు భీముని వెంకటేశ్వరరావు, భాస్కర్, విఆర్ఓ గౌరి, వ్యవసాయ సహాయకులు లోకేష్ తదితరులు ఉన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న హంపి శ్రీ గోవింద సరస్వతి మహారాజ్ స్వామి



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని హంపి శ్రీ గోవిందా సరస్వతి మహారాజ్ స్వామీజీ దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయనకు దేవస్థానం పిఆర్వో కొండలరావు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అధికారులు, వేదపండితులు వేద మంత్రాలతో స్వాగతం పలికారు.అనంతరం వేదపండితులు ఆశీర్వచనం గావించగా దేవస్థానం అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో వేద పండితులు క్రా.శ్రీనివాస్,సూపరింటెండెంట్ లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తమ

# శక్తి మేరకు పోలీసులు సేవలు

*- విశాఖ రేంజ్ డి.ఐ.జి., ఎల్.కె.వి.రంగారావు*



విశాఖపట్నం : విశాఖపట్నం రేంజ్ పరిధిలో పోలీసులు నిరంతరాయంగా తమ విధులు నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా దేశంలో, రాష్ట్రంలో, జిల్లా లలో కరోనా నేపద్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తమ శక్తి మేరకు ప్రజల ప్రాణాలను రక్షించడానికి ఎంతో సేవ చేస్తున్నారు. ప్రజాసేవలో ఏనాడూ వెనకడుగు వేయలేదు. పోలీసులు తమ కుటుంబాలకు దూరంగా, ఉంటూ ప్రజా సేవనే పరమార్ధమని భావించి, రాత్రనకా, పగలనకగా, సరైన తిండికి, నిద్రకు కరువై, కాలుష్యంతో తమ ఆరోగ్యము సహకరించక పోయినా కూడా హోంగార్డు నుంచి ఉన్న తాధికారి వరకు ప్రజా సంక్షేమం కొరకు అహర్నిశలు పాటుపడుతున్నారు. ప్రజా రక్షణలో, నేర నియంత్రణలో, ప్రకృతి వైపరీత్యాలలో, బందోబస్తు లలో, ట్రాఫిక్ నియంత్రణలో నిత్యం విధులు నిర్వర్తిస్తు న్నారు ప్రజలు కరోన బారిన పడకుండా శక్తికి మించి రక్షణ వలయంగా నిలిచారు. తమ ప్రాణాలకు రక్షణ అవసరమైతే గుర్తుకు వచ్చేది పోలీసే.

సంఘ వ్యతిరేక శక్తులతో పోరాడుతూ, ప్రజా వ్యతిరేక శక్తులైన మావోయిస్ట్ ల మందుపాత్రలను కనిపెడుతూ వాటిని తమ ప్రాణాలను ఫణంగా పెట్టి నిర్వీర్యం చేయడంతో గిరిజనులకు ప్రాణహాని లేకుండా చేయడం ద్వారా మేమున్నాం అని భరోసా కల్పిస్తున్నారు. మావోయిస్ట్ ల దుష్ట రాజకీయ కుయుక్తులు ఎప్పిటికప్పుడు కనిపెడుతూ వారి ఎత్తు లకు పైఎత్తులు వేస్తూ ప్రజారక్షణకు నిత్యం ముందుండి పోరాడుతున్నారు. ఏ అడుగు ఏ మందుపాతర మీద పడుతుందో అడుగు తీస్తే తమ ప్రాణం పోతుందో తెలియని పరిస్థితులలో తమ ఉద్యోగమే దైవంగా భావిస్తూ తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తు న్నారు గిరిజానాభివృద్ధి కి పోలీసులు గిరిజన యువతకు వృతినైపుణ్య శిక్షణ ఇచ్చి వారి స్వయంసమృద్ధి కి ఇతోధిక సాయం చేస్తు న్నారు. కుటుంబ సబ్యులు వదిలివేసినా సరే, కోవిడ్ శవాలను, అనాధ శవాలనే తారతమ్యం లేకుండా చితిపేర్చి చనిపోయిన వారి ఆఖరి ప్రయాణానికి తమ ప్రయత్నం చేస్తున్న పుణ్యాత్ములు పోలీసులు.

ప్రజా సేవకే పోలీసు అనే నానుడిని నిజం చేస్తూ మానసిక, శారీరక బాధలను పక్కనపెట్టి, పేద, ఎగువ తరగతి అనే తారతమ్యం లేకుండా ప్రజల బాగోగుల కొరకు శ్రమిస్తు న్నారు ఈ ప్రయాణంలో పోలీసు సోధరులు చాలామంది అశువులు బాశారు. కరోన మహమ్మారి బారిన పడి అమరులైన పోలీసులు రాష్ట్రంలో ఎంతో మంది ఉన్నారు.

ఈనాటికి కూడా గడచిన చీకటి రాత్రులు, భయాందోళనలు తమ మదిలో నిలచి ఉన్నాయి.

పోలీసుల పని వేళలు నిర్దిష్టంగా ఉండవు. అవసరమైతే 24 గంటలు పని చేయవలసి ఉంటుందన్నారు. శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమైనప్పుడు మొట్టమొదటిగా గుర్తొచ్చేది పోలీసులే. సైనిక పాటవాలతో దేశ సరిహద్దు లలో పనిచేసే సైనికుల కన్నా మిన్నగా దేశ అంతర్గత వ్యవహారాలలో సైనికులకు ధీటుగా పోలీసులు పనిచేస్తు న్నారు

అక్టోబర్ 21 నుండి 31 వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ జరుగుతుంది. ప్రజలందరూ సహృదయంతో పోలీసులు చేసిన వెలలేని త్యాగాలని, వారు పడే కష్టనష్టాలు అర్ధం చేసుకుని వారిని వారి కుటుంబాలు చేసిన త్యాగాలని స్మరించుకోవాలి. ఒక మంచి, ఆరోగ్యకరమైన నవ్య సమాజాన్ని నిర్మించాలంటే, ప్రజలు పోలీసులకు బాసటగా, వెన్నుదన్నుగా ఉంటేనే పోలీసులు రెట్టించిన ఉత్సహంతో ధైర్యం తో వీధి నిర్వహణ చేసే అవకాశం ఉంటుంది.

ప్రజలు వారి కలలను సఫలం చేసుకోవాలంటే సమాజంలో శాంతి భద్రతలే కీలకం వాటిని కాపాడే పోలీసులకు ప్రజలు సహృదయంతో చేయూత నివ్వండి. వారి త్యాగాలను అర్ధం చేసుకోండి, వారికి సహకరించండి. పోలీసు అమరులను స్మరించండి. కరోన వారియర్స్ గా ఉంటూ దాదాపు 12 మంది పోలీసులు మూడు జిల్లా ల (విశాఖపట్నం జిల్లా, విజయనగరం శ్రీకాకుళం) పరిధిలో అమరులయ్యారు.

ఇంత చేస్తు న్నా ప్రజల్లో పోలీసుల పట్లగతంలో జరిగిన దురదృష్టకర సంఘటనలు దృష్టిలో పెట్టుకుని ప్రజలు పోలీసుల పట్ల భేధ భావంతో ఉంటున్నారు. ప్రజల్లో ఈ వ్యతిరేక భావం పోయి సుహృద్భావ వాతావరణం నెలకొనాలి అని విశాఖ రేంజ్ డి.ఐ.జి., ఎల్.కె.వి.రంగారావు ఆశిస్తు న్నారు.

# ఏడాదిన్నర పాలనలోనే ఎన్నికల హామీలను నెరవేర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి జగన్




గాజువాక : ఏడాదిన్నర పాలన లోనే ఎన్నికల హామీలను నెరవేర్చిన ఒకేఒక్క ముఖ్యమంత్రి జగన్ అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం గాజువాక ప్రధాన కూడలిలో బిసి వర్గాలకు కులాల వారిగా కార్పొరేషన్ లను ఏర్పాటు చేసిన సందర్భంగా గాజువాక వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో జగన్ చిత్ర పటానికి, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి క్షీరాభి షేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీసీ లకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారి ఉన్నతికి కార్పొరేషన్ లను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు.

కార్పొరేషన్ చైర్మన్ గా,డైరెక్టర్లు గా నియమితులైన వారు సక్రమంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తిప్పల దేవన్, మర్థపూడి పరదేసి, దొడ్డిరమన, కేబుల్ మూర్తి, పల్లా చినతల్లి, యువశ్రీ, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# ఉత్తమ సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి



గాజువాక : రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత నిచ్చి కులాలు వారిగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లకు నియమితులైన చైర్మన్లు, డైరెక్టర్లు మంచి సేవలను అందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం యాత కార్పొరేషన్లో డైరెక్టర్ గా నియమితులైన ప్రముఖ న్యాయవాది, అంతర్జాతీయ క్రీడాకారిణి,గోల్డ్ మెడలిస్ట్ అండిబోయిన లక్ష్మీ నాగిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛనిచ్చి కృతజ్ఞతలను తెలిపారు. నాగిరెడ్డి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి తప్పక గుర్తింపు వస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డైరెక్టర్ గా నియమితులైన అండిబోయిన లక్ష్మీ ని ఆయన అభినందించారు.మరెన్నో పదవులు వరించాలని దీవించారు. అండిబోయిన లక్ష్మీ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన నాగిరెడ్డికు దేవన్ కు,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కు ఋణ పడి ఉంటానని, తన విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు,తన సామాజిక అభివృద్ధి కి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండి బోయిన అప్పారావు,వుడా కాలనీ ప్రెసిడెంట్ ఎం కే దుర్గారావు, సారిపల్లి పైడమ్మ, జయలక్ష్మి ,రాధిక, విజేత నీలిమ, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌ఛార్జి డీసీపీ-2 సురేష్ బాబుకు ఉద్వాసన?

- డీసీపీ-1 డీసీపీ-2 లకు పూర్తి స్థాయి అధికారిగా ఐశ్వర్య రస్తోగి
- డీజీ కార్యాలయం నుండి సీపీకి మెమో



కంచరపాలెం : ఇంఛార్జి డిసిపి-2గా విధులు నిర్వహిస్తున్న వి.సురేష్ బాబుకు ఆ పదవి నుంచి ఉద్వాసన జరిగినట్టు మంగళవారం అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. నగర పోలీస్ కమి షనరేట్ లో క్రైమ్ డిసిపి గా విధులు నిర్వహిస్తున్న సురేష్ బాబు, డీసీపీ-2 ఇన్చార్జ్ గా అదనపు బాధ్యతలు నిర్వహి స్తున్న విషయం తెలిసిందే. సాధారణంగా ఐపీఎస్ స్థాయి అధికారి డీసీపీగా కొనసాగుతూ ఉంటారు. ఎస్సై నుండి అంచెలంచెలుగా నాన్ ఐపీఎస్ ర్యాంకు వరకు ఎదిగిన సురేష్ బాబు డీసీపీగా వ్యవహరించడం సరికాదని, ఐపీఎస్ స్థాయి అధికారి ఆ పదవిలో ఉండాలని సూచిస్తూ అతనికి డిసిపి-2 నుంచి ఉద్వాసన పలికి, ఆ స్థానంలో ప్రస్తుతానికి ఐపీఎస్ అధికారి అయిన ఐశ్వర్య రస్తోగిని కొనసాగించాలని డిజిపి ఆదేశించినట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. దీంతో ప్రస్తుతం డిసిపి-1 గా విధులు నిర్వహిస్తున్న ఐశ్వర్య రస్తోగి డిసిపి-2గా కూడా కొనసాగ నున్నారు. డీజీ కార్యాలయం నుండి సోమవారం మధ్యా హ్నామే ఆదేశాలు జారీ అయి నప్పటికీ దీనిని పోలీస్ అధికారులు అత్యంత గోప్యం గా ఉంచినట్లు తెలుస్తోంది. అలా అయితే క్రైమ్ డీసీపీగా కూడా సురేష్ బాబు కొనసాగిం చలేరని, ఎందుకంటే ఐపీఎస్ స్థాయి అధికారే డిసిపి వంటి పోస్టులో ఉండాలని, మరి ఏ విధంగా ఇతను ఈ పోస్ట్ లో కొనసాగుతారని కొందరు పోలీసు అధికారులు ప్రశ్నించడం గమనార్హం. ఏది ఏమైనా ప్రస్తుత నగర పోలీస్ కమిషనరేట్ లో ఇంఛార్జ్ డి సి పి-2 గా విధులు నిర్వహిస్తున్న సురేష్ బాబుకు ఉద్వాసన జరిగినట్టు పోలీస్ అధికారులు, సిబ్బంది హాట్ హాట్ గా చర్చించు కోవడం గమనార్హం.

## యాత కార్పొరేషన్ డైరెక్టర్ గా అండిబోయిన లక్ష్మి



గాజువాక: ఆంధ్ర రాష్ట్ర బిసి యాత కార్పొరేషన్ డైరెక్టర్ గా న్యాయవాది అండి బోయిన లక్ష్మినీ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నవ్య చేతన మహిళ సేవా సంఘం అధ్యక్షురాలు, న్యాయవాది, అంతర్జాతీయ క్రీడాకారిణి, గోల్డ్ మెడలిస్ట్ అయిన అండిబోయిన లక్ష్మికి యాత కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడంపై నియోజక వర్గం మహిళలు స్థానికులు, పలువురు న్యాయ వాదులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. ఈ సందర్భంగా అండి బోయిన లక్ష్మి మాట్లా డుతూ తనపై నమ్మకం ఉంచి యాత కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### మణి భూషణ్ 'ప్రాణనిధి' చిత్రం

# కరోనా నుండి రక్షణకు సమాధానం

విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్చంద సంస్థ డిజిటల్ వీడియోస్ అండ్ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ,రాబ్ ఫిలింస్ ఇంటర్నేషనల్, టీవీ టూరిజం ఛానల్ అధినేత ప్రముఖ దర్శకుడు, జాతీయు స్థాయి అవార్డు గ్రహీత మణి భూషణ్ రచన, దర్శకత్వం లో కరోనా విలయతాండవం, తుఫాన్ భీభత్సం నేపథ్యంగా 3 నిమిషాల నిడివి గల ఒక అద్భుత కళాచిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధం అయ్యింది. 'ప్రాణనిధి' - ఈ విపత్కర పరిస్థితికి రక్షణ మార్గం అనే ఉప శీర్షికతో తయారయి... త్వరలో మీముందుకు రాబోతున్న మరో అవార్డు గెలుచుకునే ఈ చిత్రం లో... సీనియర్ నటులు ఏ.ఎం.ప్రసాద్, హీరో మరియు నిర్మాత ఆదిత్య భూషణ్ ఉత్తమ నటనను అందించారు. చిన్న చిత్రమైన పెద్ద సందేశం ఇస్తుందని. మరో మంచి చిత్రం మీకు అందించే ప్రయత్నం సఫలీకృతం అయ్యిం దని, త్వరలో టీవీ టూరిజం వెబ్ ఛానల్ ద్వార ఈ చిత్రాన్ని ప్రేక్షకులు చూడవచ్చని... ఈ సందర్భంగా దర్శకుడు మణి భూషణ్ తెలిపారు.

నిర్మాత హీరో ఆదిత్య భూషణ్ మాట్లాడుతూ ... కరొన నేపద్యం లో సరైన ఉపాది లేక చదివిన చదువులు ఉపయోగపడక .. ఒక పక్క భయం మరో పక్క జీవనం చాలా దయనీయ పరిస్థితి లోకి వెళ్ళిన ఈ కష్టకాలం లో లోకం మొత్తం ఆర్ధిక ఇబ్బంధికి గురిఅయినది. మనిషి మనుగడకు ధనం అవసరం కానీ ఇంకా వదలని కరొన అనుకోని తుఫాన్లు తో సామాన్యల బ్రతుకులు చిన్నభిన్నం అవుతున్నాయి. మనిషికి ఈ సమయం లో కావలసింది. కరొన నుండి రక్షణ, ఆర్ధిక బారోసా, జీవించే ధైర్యం.. సమకాలీన కధనం తో .. మణి భూషణ్ దర్శకత్వం లో ఈ చిత్రం లో నటించడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సీనియర్ నటుడు ఏ.ఎం.ప్రసాద్ మాట్లాడుతూ మణి భూషణ్ చిత్రాల స్ఫూర్తి తో ఎంతో మంది ప్రేరణ పొంది మంచి కార్య క్రమాలు చేస్తున్నారని.. ఇటీవలే ఒక అనాధ వృద్దుడ్ని ఓల్డ్ ఏజ్ హెూమ్ లో చేర్చుటకు సహాయపడిన దర్శకుడు కి మధురవాడ కు చెందిన వికలాంగురాలు రమణమ్మ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఎంతో మందికి దిశ నిర్దేశం చేస్తూ ముందుకు సాగతున్న దర్శకుడు మణి భూషణ్ అని ఈ అవార్డ్ చిత్రం లో నటించడం అదృష్టంగా నాకీ అవకాశం ఇచ్చినందుకు దాన్యవాదలు తెలిపారు. రాబ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ సంస్థ వారి నిర్మాణం లో విడుదలకు సిద్ధం అని ఎడిటర్ నీరజ భూషణ్ తెలిపారు.



# విశాఖ శ్రీ శారదాపీఠంలో కొనసాగుతున్న నవరాత్రి వేడుకలు

## - లలితా త్రిపురసుందరి అవతారంలో రాజశ్యామల - స్వాత్మానందేంద్ర చేతుల మీదుగా పీఠార్చన





విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదాపీఠం నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో ఆధ్యాత్మికత పరవళ్లు తొక్కుతోంది. దసరా ఉత్సవాలు వేడుకగా కొనసాగుతున్నాయి. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు మంగళవారం శ్రీ లలితా త్రిపురసుందరి అవతారంలో దర్శనమిచ్చింది. చెరకుగెడను చేతపట్టిన అమ్మవారి అవతారాన్ని విశేషంగా అలంకార భట్టర్లు విశేషంగా అలంకరించారు. అమ్మవారి రూపం మహిళలను ఆకట్టుకుంది. పీఠంలో కొలువుదీరిన రాజశ్యామల అమ్మవారికి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు, ఉత్తరపీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివార్లు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి పాదాల చెంత ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి పంచామృతాలతో అభిషేకించారు.

ఆ సమయంలో రాజశ్యామల అమ్మవారు నిజరూప దర్శనమిచ్చారు. సంవత్సర కాలంలో శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో మాత్రమే రాజశ్యామల అమ్మవారు. నిజరూపంలో దర్శనమిస్తారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీమత్ దేవీ భాగవత పారాయణ మహాయజ్ఞం, శ్రీ చక్ర నవావరణ అర్చన, చండీయాగాలను నాలుగో రోజూ కొనసాగించారు. దసరా ఉత్సవాల్లో విశాఖ శారదాపీఠం చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విశాఖకు చెందిన హరిత సిస్టర్స్ అమ్మవారిని ఆరాధిస్తూ గాత్ర కచేరీ నిర్వహించారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు బుధవారం అన్నపూర్ణ అవతారంలో దర్శనమిస్తుంది. - విశేషంగా చంద్రమౌళీశ్వరుల పీఠపూజ

విశాఖ శ్రీ శారదాపీఠంలో నిత్యం నిర్వహించే శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరుల పీఠపూజ దసరా ఉత్సవాల్లో విశేషంగా ఆకట్టుకుంటోంది. పీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వహస్తాలతో పూజా కార్యక్రమం సాగుతోంది. ఇందులో గంగా హారతిని తలపించేలా 22 రకాల హారతులనిస్తారు. అలాగే లలితా సహస్రనామ కుంకుమార్చన, రుద్రక్రమార్చనలను దసరా వేడుకల్లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. దాదాపు రెండున్నర గంటల పాటు సాగే ఈ పీఠార్చన కార్యక్రమం భక్తి పారవశ్యంలో ముంచెత్తుతోంది

# రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ తో భేటీ అయిన విశాఖ ఎంపీ ఎంవీవీ



అమరావతి : రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్ర రెడ్డి ని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.వీ.వీ సత్యనారాయణ అమరావతి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నత విద్యలో రాబోతున్న మార్పుల గురించి మరియు పరిణామాల గురించి మరియు జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా రాష్ట్ర విద్యావిధానంలో తీసుకొనిరావాల్సిన మార్పుల గురించి చర్చించి కొన్ని సూచనలు తెలియజేసారు.



*వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సజ్జల రామకృష్ణారెడ్డి ని విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగోలి జగన్నాథం. అనంతరం వీరిరువురు కాసేపు ముచ్చటించారు. విశాఖనగరంలోని రాజకీయాలపై జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.*

# ఆప్కో, లేపాక్షి ఆన్‌లైన్ స్టోర్ ప్రారంభం



అమరావతి : ఆప్కో, లేపాక్షి ఆన్‌లైన్ వెబ్‌స్టోర్‌లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పోర్టల్ ద్వారా ప్రారంభించారు. రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా చేనేత, హస్తకళల ఉత్పత్తుల అమ్మకాలు జరగనున్నాయి. ఆన్‌లైన్‌లో అమ్మకాలు చేపట్టడం ద్వారా చేనేత, హస్త కళల కళాకారుల ఉత్పత్తుల తయారీ దారులకు గిట్టుబాటు ధర కలిగే అవకాశం ఉంటుంది.

కాగా ప్రభుత్వం రూ.10 కోట్ల విలువైన చేనేత, హస్త కళల ఉత్పత్తులను ఆప్కో, లేపాక్షి ఆన్‌లైన్ వెబ్‌స్టోర్‌లో ఉంచనుంది. ప్రముఖ ఈ కామర్స్ ఆన్‌లైన్ స్టోర్ల ద్వారా చేనేత, హస్త కళల ఉత్పత్తుల అమ్మకాలు జరగనున్నాయి.

# విశాఖ ఉక్కు కర్మాగారానికి 54 ఏళ్ళు






గాజువాక: ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అంటూ ఎందరో మహానుభావులు ప్రాణత్యాగంతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారానికి నేటికి 54 ఏళ్ళు పూర్తిఅయ్యింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కు నిర్మాణానికి ఉద్యమ బీజం 54 ఏళ్ల క్రితం ఇదే రోజు పడింది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ యావత్తు రాష్ట్ర ప్రజలు ఉద్యమించి దీన్ని సాధించారు. విశాఖఉక్కు కర్మాగారం సాధనకై 32 మంది బలిదానం చేసుకోగా 67 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయడం నిబద్ధతకు నిదర్శనం, ఉద్యమానికి చేయూత. విద్యార్థులు సైతం పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఇంతమంది పోరాటమే నేడు మనం చూస్తున్న ఈ గొప్ప విశాఖ ఉక్కు కర్మాగారం. కాగా దీన్ని పోస్కో లాంటి ప్రయివేట్ సంస్థలకు కేంద్రం ధారాదత్తం చేస్తోంది అని సంస్థ ఉద్యోగులు ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆనాటి ఉద్యమ స్ఫూర్తితో నేడు ఉక్కుకర్మాగారం చేజారకుండా ఉద్యమించాలని అప్పుడే ఆనాటి త్యాగమూర్తుల కు నిజమైన నివాళులు అర్పించినట్లని ఆంధ్రులు ముక్తకంఠంతో ఘోషిస్తున్నారు.



# బీసీల గుర్తింపు సీఎం జగన్ తోనే సాధ్యమైంది

- బీసీల స్థితిగతులు మరింత మెరుగుపడతాయి
- కె.కె రాజును కలిసిన బీసీ కార్పొరేషన్ల ఛైర్మన్లు మరియు డైరెక్టర్లు




విశాఖ సిటీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసి బి.సి కార్పొరేషన్ల చైర్మెన్లు మరియు డైరెక్టర్లు ప్రకటించిన జాబితాలో నూతనంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి ఎన్నికైన చైర్మన్ మరియు డైరెక్టర్లు మంగళవారం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ను కలిసి ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం కె.కె రాజు వారందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా బీసీలకు ఇటు ప్రభుత్వ పరిపాలన అటు ప్రభుత్వ పథకాల పంపిణీలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కల్పించడమేకాక ప్రత్యేకించి 139 కులాలను 56 కార్పొరేషన్లుగా వర్గీకరించి ఒక నూతన నాయకత్వాన్ని తేవడానికిగాను ఆయా కులాలకు చెందిన వారిని ముఖ్య మంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఛైర్మన్లు మరియు డైరెక్టర్లును ప్రకటించడం జరిగిందని, తద్వారా బీసీల జీవన స్థితిగతులు మరింత మెరుగుపరచాలన్నది ముఖ్యమంత్రి గారి లక్ష్యమని మీఅందరికి ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన వై.యస్ జగన్మోహన్ రెడ్డి పై మీఅందరి చల్లని దీవెనలు,మద్దతు ఎప్పుడు ఉండాలని కోరారు.

# రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పద్మావతి



విశాఖ సిటీ: బలిడె పద్మావతి భర్త బెందాళం బాలకృష్ణ బాబు ఎడిటర్ ఆంధ్ర టైమ్స్ న్యూస్ పేపర్ మరియు వ్యవస్థాపకురాలు విశ్వాస్ స్వచ్ఛంద సేవా సంస్థ. సంస్థ ద్వారా రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సులు , వస్త్ర, అన్నదానాలు, స్కూలు పిల్లలకు యూనిఫామ్స్, పుస్తకాల ఉచిత పంపిణీ ,ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు తదనుగుణంగా విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టడం ముఖ్యంగా కోవిడ్ 19 విజృంభిస్తున్న సందర్భంలో ప్రతిరోజు 350 మందికి ఆహారం, పులిహోర పొట్లాలను ఉచిత పంపిణీ రిటైలర్స్ శానిటైజర్ గ్లౌజులు మాస్కులు ఉచిత పంపిణీ పర్యావరణ పరిరక్షణ కై గత సంవత్సర కాలంగా 15000 పైగా మొక్కలు నాటే వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టుట నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ మరియు ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం అవగాహన కల్పించడం మొదలగునవి నిరంతరంగా నిర్వహిస్తున్నాం. నాకు ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి రాజ్యసభ సభ్యులు వి విజయసాయి రెడ్డి కి ,పార్టీ నాయకులకు శ్రేణులకు ధన్యవాదాలు .ఎప్పటివలె పార్టీ ని బలోపేతం చేయుటకు కృషి చేస్తానని పద్మావతి తెలియజేసారు.

# సీఎం జగన్‌ను కలిసిన మంత్రాలయం ప్రతినిధులు

అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం ప్రతినిధులు మంగళవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు జరగనున్న తుంగభద్ర పుష్కరాలను కర్నూలు జిల్లా మంత్రాలయం వద్ద ప్రారంభించాలంటూ సీఎం జగన్‌కు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వేద ఆశీర్వచనం అందించిన మఠం ప్రతినిధులు జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు రాఘవేంద్రస్వామి మఠం ప్రతినిధులు, అసిస్టెంట్ మేనేజర్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com